నవతెలంగాణ నల్లగొండ

1

సోమవారం | సెప్టెంబర్ 04, 2023 | www.navatelangana.com

తండాల్లోని పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థుల సంఖ్య లేదనే సాకు చూపి మారుమూల తండాలల్లో, అవాసాలలో ఉన్నా ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయొద్దని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్‌నాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలల మూసివేస్తే బంజారా, గిరిజన విద్యార్దులు బడికి దూరం అవుతారని చెప్పారు. తద్వారా చదువు గిరిజన విద్యార్దులకు దూరమవుతుందని పేర్కోన్నారు. తండా పాఠశాలలను యదావిధిగా కొనసాగించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా చిన్నచిన్న అవసాల్లో, గుడెలలో, తండలలో బడులు తెరిపించి గిరిజనులకు విద్యను దగ్గర చేయాలని కోరారు.బదిలీల సంధర్భంగా అన్నీ తండాల్లోని పాఠశాలలో ఖాళీలను చూపించి భర్తీ అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సైదా, మాన్య నాయక్, కృష్ణ, లింగానాయక్, నవీన్ తదితులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్




చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 2వ వార్డులకు చెందిన సుమారు వందమంది యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే అనుచరులు ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో అమరోజు నవీన్ కుమార్, అమరోజు సందీప్, వెంకన్న, జానీ, నందు, వినోద్, దుర్గ ప్రసాద్, నర్సింహా, షేక్ బసురుద్దీన్, మహమ్మద్ అక్బర్, షేక్ బషీర్, మహమ్మద్ ఇబ్రహం, షేక్ ఖాదర్, షేక్ లతీఫ్, తదితరులు ఉన్నారు.

ఎండమావే...
ఉదయ సముద్రం ప్రాజెక్టు

- 17 ఏండ్లుగా ఆగుతూ... సాగుతూ నత్తనడకన
- ఇంకా పూర్తికాని కుడి, ఎడమ కాల్వల భూసేకరణ
- ఇప్పటికి పూర్తయినది 82 శాతం పనులే
- 72 గంటలు ట్రయల్ రన్‌తో ప్రాజెక్టులో 30శాతం నీళ్లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



లక్ష ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో 2007 సెప్టెంబర్ 4న అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టుకు తొలుత రూ.699 కోట్లుగా అంచనా వేసి పరిపాలనా అనుమతి ఇచ్చారు. రూ.547కోట్లకు సాంకేతిక అనుమతి 2008 సంవత్సరంలో పొంది గత 17 ఏళ్లగా ఆగుతూ సాగుతూ.. ఊరిస్తూ ఇప్పటికి 82శాతం పనులతో నత్తనడకన సాగుతోంది.

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి ఇలా...

ఉదయసముద్రం (పానగల్) రిజర్వాయర్ నుండి 6.900 కి.మీ. పొడవులో అప్రోచ్ కాలువ తవ్వకం పనులు, హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి కాగా, అప్రోచ్ కాలువ లైనింగ్ పనులు పూర్తి అయ్యాయి. త్రవ్వకం పనులు పూర్తికాగా, పంపుల నిర్మాణం , దానికి సంభందించిన పనులన్నీ పూర్తి అయినవి. పంప్ హౌస్ నుండి బ్రాహ్మణవెల్లెంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు సుమారు 1.120 కి.మీ. పొడవులో వాలు సొరంగం, డెలివరీ మెయిన్స్ పనులతో పాటు సిస్టర్న్ పనులు కూడా పూర్తి అయినవి. బ్రాహ్మణవెల్లెంల గ్రామం వద్ద 0.302 టీఎంసీల సామర్థ్యంతో 3.655 కి.మీ. పొడవులో నిర్మిస్తున్నబ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులన్నీ పూర్తయ్యాయి. ఈ రిజర్వాయర్ నుండి ప్రారంభమయ్యే కుడి, ఎడమ ప్రధాన కాలువల త్రవ్వకం పనులు చురుకుగా సాగుతున్నాయి. 6.500 కి.మీ. పొడవుగల ఎడమ ప్రధాన కాలువ క్రింద 43,000 ఎకరాలకు, 25.530 కి.మీ. పొడవుగల కుడి ప్రధాన కాలువ క్రింద 57,000 ఎకరాలకు సాగు నీరందించడానికి అవసరమైన డిస్ట్రిబ్యూటరీ, మైనర్, సబ్- మైనర్ నెట్వర్క్ పనులు జరుగుతున్నవి.

ఇంకా పూర్తికాని కుడి, ఎడమ కాలువల భూసేకరణ..

కుడి, ఎడమ కాలువల కోసం 3,851 ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉండగా గతేడాది కి 1,456 ఎకరాలు మాత్రమే సేకరించారు. ఇంకా 3,851 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. భూసేకరణలో జాప్యం ఈ పథకం ప్రధాన సమస్యగా మారింది. ఈ స్కీమ్ యొక్క మొత్తం ఆయకట్టు 1,00,000 ఎకరాల ఆయకట్టుకు అవసరమైన భూసేకరణ మొత్తం 3,851 ఎకరాలకుగాను గత ఎడాది1456 ఎకరాలు సేకరించగా మరో 2395 ఎకరాల సేకరణ వివిధ దశలలో కొనసాగుతున్నది. ఇందులో కుడి కాలువ 1,898 ఏకరాలకుగాను 254 ఎకరాలు సేకరించారు. ఎడమ కాలువ పనులకి 1080 ఏకరాలకి 269 ఎకరాలు సేకరించారు. ప్రస్తుత వివరాలు బయటకు వెల్లడించడం నిషేధమని ఎలాంటి సమాచారాన్ని ఇవ్వొద్దని ప్రభుత్వాదేశాలని అధికారులు పేర్కొంటున్నారు.

ప్రధాన ఎడమ కాలువ త్రవ్వకపు పనులు -57.32శాతం, ప్రధాన కుడి కాలువ త్రవ్వకపు పనులు - 18.54శాతం, సొరంగం పనులు(6.900-17.525 కి.మీ)-100శాతం, అప్రోచ్ కాలువ త్రవ్వకపుపనులు-100శాతం, సర్జ్ పూల్ పనులు-100శాతం, పంప్ హౌస్, సంబదిత పనులు-99శాతం, ప్రెస్సర్ మెయిన్ పనులు-99.99శాతం, డెలివరీ సిస్టర్న్-100శాతం, మొత్తంగా 82శాతం పనులు పూర్తి అయినవి.

లక్ష ఎకరాలకు సాగునీరు ఇలా..

బ్రాహ్మణవెల్లెంల గ్రామం వద్ద 0.302 టీఎంసీల సామర్థ్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏఎంఆర్ ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టు యొక్క ప్రధాన కాలువకు ఎగువ భాగాన ముగుగోడు (10,270 ఎకరాలు), నల్లగొండ (24,469 ఎకరాలు), నకిరేకల్ (62,477 ఎకరాలు), తుంగతుర్తి (2,784 ఎకరాలు) శాసనసభ నియోజకవర్గాలలో గల మునుగోడు(10,270 ఎకరాలు), నల్లగొండ (24,469 ఎకరాలు), నార్కట్‌పల్లి (33,773 ఎకరాలు), చిట్యాల(5,595 ఎకరాలు), రామన్నపేట (2,496 ఎకరాలు), శాలిగౌరారం (2,784 ఎకరాలు) , కట్టంగూరు (20,614 ఎకరాలు) మండలాలలో 107 గ్రామాలకు త్రాగునీటితో పాటు ఒక లక్ష ఎకరాలకు సాగునీటిని అందించే ప్రధాన ఉద్దేశ్యంతో "ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం" (ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) 2008 సంవత్సరంలో ప్రారంభించారు.



ప్రాజెక్టుకు నిధులు మంజూరు ఇలా..

(2008లో పనులు ప్రారంభించిన ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు అంచనా విలువను జీఓఎంఎస్ నెంబరు 143, 13.06.2007 ప్రకారం ప్రభుత్వం నుండి పరిపాలన అనుమతులు పొందిన ఈ పథకాన్ని 561.96 కోట్ల రూపాయలతో పూర్తి చేయుటకు హైదరాబాద్‌కు చెందిన 'ఎం/ఎస్' మైటాస్, మెయిల్, కేబీ ఎల్‌జేవీ-" అనే సంస్థతో ఒప్పందం కుదిరింది.

సాంకేతిక, ఆర్థిక అంశాల సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకొని 3 ఆఫ్-లైన్ రిజర్వాయర్లను తొలగించిన తర్వాత, జీవో ఎంఎస్.159, (ఇరిగేషన్, సీఏడీ(ప్రాజెక్ట్-1) డిపార్ట్‌మెంట్, తేదీ 04.12.2015 సవరించిన అంచనా రూ. 518.11 కోట్లు, అనుబంధ ఒప్పందం 2సెప్టెంబర్ 2016-17, 01.07.2016 , అగ్రీమెంట్ మొత్తం రూ. 483.944 కోట్లు జరిగింది. అగ్రీమెంట్ మొత్తం 483.944 కోట్ల రూపాయలు కాగా గత ప్రభుత్వ కాలములో 2014 వరకు 195.55 కోట్ల పనులు కాగా ఈ ప్రభుత్వ కాలంలో 2014 నుండి నేటి వరకు 145.01 కోట్లు పనులతో మొత్తం 03.09.2022 నాటికి రూ.450.56 కోట్ల పనులు (72 శాతం) పూర్తి చేయగా మిగిలిన పనులు పూర్తిచేయుటకుగాను ప్రభుత్వం నుండి ఈఓటీ అనుమతులు పొందినారు. రిజర్వాయర్ కుడ, ఎడమ కాలువల భూసేకరణ వివరాలు తెలపడానికి అధికారులు అనాసక్తిగా ఉన్నారు. సమాచారం ఇవ్వొద్దని ప్రభుత్వ ఆదేశాలని అధికారులు పేర్కొంటున్నారు. పానగల్ రిజర్వాయర్ నుంచి బ్రాహ్మణవెల్లెంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోనికి ఎత్తిపోసి, నల్లగొండ ,నార్కట్ పల్లి ,చిట్యాల, మునుగోడు, రామన్న పేట శాలిగౌరారం మరియు కట్టంగూరు మండలాలలో 107 గ్రామాలకు త్రాగునీటితో పాటు ఒక లక్షఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి కి ఇంకా ఎన్ని నిధులు మంజూరు కావాల్సి ఉంది.? సవరించిన అంచనా విలువ ప్రకారం 678.35 కోట్లు పనులు పూర్తి చేయటానికి, భూసేకరణకి దాదాపుగా 250 కోట్లు అవుతాయనీ, సవరించిన అంచనా విలువ పర కారిం 678.35 కోట్లు పనులు పూర్తి చేయటానికి భూసేకరణకి దాదాపుగా 250 కోట్లు అవుతాయనీ ప్రస్తుతం 20 కోట్లు మంజూరైనట్లు అధికారులు పేర్కొంటున్నారు.

ప్రాజెక్టు నిర్మాణ జాప్యం ఇలా...

ఉదయసముద్రం ప్రాజెక్టు (బ్రహ్మనవెల్లేముల ప్రాజెక్టు) పనులు 2008 లో ప్రారంభించపడి, తొలుత అన్ని విభాగములో పనులు త్వరిత గతిన జరిగినప్పటికీ, అక్టోబర్ 2013 అనుకోని వరదల వల్ల సొరంగం, సర్జికల్ పూల్ పంపు హౌజ్ మునిగిపోవడం వలన తదుపరి పనులు నెమ్మదిగా జరిగినవి. వాల్టా చట్టం 2007 ఇసుక సేకరణ ఆంక్షలు విధించడం, భూసేకరణ చట్టం 2013 కారణంగా పనులు చేయటంలో జాప్యం జరిగింది. ప్రస్తుతం సొరంగం, పంపు హౌజ్, డెలివరీ మిషన్ సబ్‌స్టేషన్ పనులు బ్రహ్మనవెళ్లేముల బలన్సింగ్ రిజర్వాయర్ పనులు పూర్తి అయ్యి సొరంగం లైనింగ్ పనులు పూర్తి అయ్యాయి. త్వరిత గతిన ప్రాజెక్టు నిప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

72 గంటలు ట్రయల్ రన్‌తో ప్రాజెక్టులో 30శాతం నీళ్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏ ఎంఆర్ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు కుడికాలువకు అనుసంధానంగా ఉన్న బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ఈ ఏడాది మే 3న ప్రాజెక్టుకు నీటి విడుదల చేసేందుకు తొలుత అధికారులు ట్రయల్‌రన్ నిర్వహించారు. అధికారికంగా నకరికల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రాజెక్టులో అధికారికంగా నీటిని విడుదల చేశారు. ఉదయ సముద్రం ప్రాజెక్టుకు 72 గంటలు అధికారులు. ట్ర యల్ రన్ నిర్వహించి 30శాతం నీటితో పంప్ హౌస్ నింపారు.

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కృష్ణానది పరివాహక ప్రాంతంతో అనుసంధానం చేయబడి పానగలు రిజర్వాయర్ నుంచి సొరంగం ద్వారా చౌడంపల్లి సంపు వరకు నీటిని అందించి అక్కడి నుంచి సర్జ్ పూల్ లో ఎత్తిపోసే విధంగా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల కృష్ణా నది పరివాహక ప్రాంతం ఎండిపోవడంతో జిల్లాకు ప్రధాన ఆయూ పట్టు అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టులో సైతం నీరు లేకపోవడంతో త్రాగడానికి నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో బ్రాహ్మణ బెల్లం వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ కు నీటిని విడుదల చేయడం ఇప్పటిలో జరిగేటట్టు కనిపించడం లేదు దీంతో ఎండమావిగా మారింది.



రాములు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో శనివారం జరిగిన యాక్సిడెంట్‌లో బీజేపీ సీనియర్ నాయకులు, శాంతి కమిటీ సభ్యులు ఓరుగంటి రాములు మరణించారు. ఆదివారం రాములు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గాదె వినోదరెడ్డి, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, నర్సిరెడ్డి పరామర్శించారు.



అర్హులైన చెంచులకు పట్టాలు పంపిణీ చేస్తాం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

చెంచు తండాలో అర్హులైన చెంచులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. ఆదివారం తిరుమలగిరిసాగర్ మండలం నెల్లికల్ గ్రామపంచాయతీ ఆవాస గ్రామం చెంచు తండాలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాలో నివసించే చెంచులకు అర్హులైన 36 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పోడు భూములకు పట్టాలు రాని వారు అర్హులైన వారు ఉంటే రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. తండాలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తండాలోని వృద్దులు, వితంతువులుకు పెన్షన్ మంజూరికి ఎంపీడీవో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అంగవైకల్యం గల అబ్బాయికి సదరన్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరారు. తల్లి లేని చిన్నారికి, ఉన్నత చదువులు చదువుకుంటున్న విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తండా వాసులకు గొర్రెలు, మేకలు, గేదెల కొనుగోలుకు ఆర్థిక సహాయం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ అస్గర్ అలి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేస్తాం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

నవతెలంగాణ-హాలియా



విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వాప్తంగా ఆందోళనలు చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి తెలిపారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 44వ మహాసభలు స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. మహాసభ సూచికంగా జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కూడిన జెండా ఆవిష్కరించారు. అనంతరం రవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణ పేరుతో అశాస్త్రీయమైన భావజాలాన్ని జోపిస్తూ మత విద్వేషాలను పెంచి పోషిస్తూ పాఠంశాలలో కూడా పాఠ్యాంశాలను మారుస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం శ్రమించిన వీరుల పాఠంశాలను తొలగిస్తూ ఎటువంటి చరిత్ర లేని వారిని పాఠ్యాంశాలలో చేర్చడం ఏంటి అని ప్రశ్నించారు. స్థూల జాతీయోత్పత్తిలో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి దేశ విద్యరంగా అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రం, జిల్లాల వ్యాప్తంగా ఈ ప్రభుత్వాలపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మాజి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శీను, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ చారి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్ల బాలు, ఐద్వా జిల్లా నాయకురాలు ధనమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు రేణుక, లక్ష్మణ్, సైదా, రమేష్, వెంకటేష్, రవీందర్, జగదీష్, జగన్, లక్ష్మీ, దుర్గ, పావని, అంజలి, చందు, సాయి, నవీన్, నవదీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

'దుండగులను కఠినంగా శిక్షించాలి'

నవతెలంగాణ-చండూరు

మేకను ఎత్తుకెళ్లాడని తలకిందులుగా చెట్టు కట్టేసి వేలాడదీసి దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం యాపల్ ప్రాంతంలో చాకలి రాములు అనే యాజమానికి మేకల కాపరిగా ఉన్న తేజ అనే యువకుడిని తన స్నేహితుడు చిలుముల కిరణ్ అనే దళిత యువకులు మేకలు ఎత్తుకెల్లారని చెట్టుకు కట్టేసి తలకిందులుగా వేలాడదీసి అమానుషంగా దౌర్జన్యానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు. తక్షణమే మేకల యజమాని చాకలి రాములు పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లాలో వరుస సంఘటనలు జరుగుతున్నాయని జిల్లా పోలీసు యంత్రాంగం పేతందార్ల ఆగడాలను అరికట్టడంలో విఫలం అయ్యారని విమర్శించారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

25 వేల మెగా డీఎస్సీని ప్రకటించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం 25 వేల మెగా డీఎస్సీ సీట్లను ప్రకటించాలని ఎస్ఎస్‌యూఐ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఆర్టిఐ సెల్ ఎండీ.ఖదీర్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యా శాఖలో ఖాళీగా ఉన్న 25 వేల సీట్లకు 25 వేల మెగా డీఎస్సీ సీట్లను ప్రకటించాలని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 5 వేల సీట్లు కాకుండా 25వేల డీఎస్సీ సీట్లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రగతి భవన్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, మంగ్యా నాయక్, రాము, తూకారాం, అంజి ,కృష్ణ ,నరేందర్ బాబు, గోపి, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకై నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకుల కన్నులు తెరిపించే నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నల్లగొండ జిల్లా ఇంచార్జీ కందుకూరి సోమన్న మాదిగ నల్లగొండ జిల్లా కో ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ అన్నారు. నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సమీక్ష సమావేశం నల్లగొండ జిల్లా కేంద్రం స్థానిక విద్యుత్ భవన్లో జరిగిన సమావేశానికి ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం నేటి నుండి ఈనెల 22 వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఇంచార్జి , దేవరకొండ నియోజకవర్గ పర్యవేక్షకులు ఆడెపు నాగార్జున మాదిగ, ఎంఎస్పి నకిరేకల్ నియోజకవర్గ పర్యవేక్షకులు కొమిరి స్వామి మాదిగ, మునుగోడు నియోజకవర్గ పర్యవేక్షకులు పోలేని యాదయ్య, నాగార్జున నియోజకవర్గం ఇంచార్జ్ మడపు శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



మైనార్టీ కార్పొరేషన్ నుండి నియోజకవర్గంలోని ముగ్గురికి మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాద నగేష్ గౌడ్, సోమయాదగిరి, ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, మురారి శెట్టి కృష్ణమూర్తి, ఎస్కె అమీర్ భాష, దైద పరమేశం తదితరులు పాల్గొన్నారు.

జంక్‌తండాలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ ముహమ్మద్ సమీయుద్దీన్ సహకారంతో ఆదివారం మిర్యాలగూడ మండలంలోని జంకు తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 100 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ముఫ్తీ మహమ్మద్ ఉమర్ ఖాస్మీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని రకాల సేవలు ప్రతి నెలా 10వ తేదీన వృద్ధులు, పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. డాక్టర్ సమీయుద్దీన్ మాట్లాడుతూ ప్రతి నెలా జనరల్ చెకప్ కోసం అల్-మదీనా ట్రస్ట్ నిర్వహించే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడిక్యూర్ హాస్పిటల్ బృందం నాగ రాజు, రిజ్వాన్, యాస్మిన్ తులసీ రామ్, శ్రీదేవి, అదేవిధంగా, హఫీజ్ ముహమ్మద్ రఫీయుద్దీన్, హఫీజ్ రఫీక్ ఖాన్, హఫీజ్ ముస్తఫా షరీఫ్, హఫీజ్ గాలిబ్, లాల్ మహమ్మద్, షేక్ ఇబ్రహీం, షేక్ జానీ బాబా, ప్రసాద్, ఆజం, నజీర్, నసీర్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు. మెడిక్యూర్ హాస్పిటల్ డాక్టర్ ముహమ్మద్ సమీయుద్దీన్ అతని బృందానికి మహమ్మద్ ఉమర్ ఖాస్మీ కృతజ్ఞతలు తెలిపారు.



వాగ్దానాలను మరిచిన సీఎం : ఎల్వీ యాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను మరిచారని టీడీపీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్వీ యాదవ్ ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి అమలు చేయలేదని, దళిత బంధు పేరుతో కొంతమంది దళితులకే పరిమితం చేస్తున్నారని, ఇంటికొక ఉద్యోగం అన్నారు. అది ముఖ్యమంత్రి కుటుంబంలో తప్ప ఎక్కడ రాలేదన్నారు. ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ గృహ సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలా వాస్తుకు చేరుకుంటున్న గృహాలను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లబ్దాలకు అందజేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల లబ్దిదారులను అందరిని కలుపుకొని తెలుగుదేశం పార్టీ ధర్నా కార్యక్రమం చేపడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కార్యదర్శి ఎంకేఐ సిద్దిక్, రాష్ట్ర టీఎన్‌టీయూసీ కార్యదర్శి ఎంఏ రఫీక్, నాయకులు వనమా మనోహర్, వీర్ల పరమేష్ యాదవ్, గంగాధర్ స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



చిట్యాల

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మండలంలోని తక్షలపాడు గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాల మోడీ సర్కార్ పాలనలో గ్యాస్ ధరలు బారెడు పెంచి, ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని జానెడు తగ్గించటం విడ్డూరంగా ఉన్నదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై పోటీపడి పన్నుల భారాన్ని మోపుతున్నాయని ఇది ప్రజలంతా గమనించాలని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, శాఖ కార్యదర్శి గజ్జి శేఖర్, గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు నియంత్రించటంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించి, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిట్ట నగేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు మెట్టు నరసింహ, మెట్టు పరమేష్ పార్టీ నాయకులు మెట్టు మల్లేష్, చంద్రయ్య, బాతరాజు ఇస్తారి, రవి, గోపాల్, మేడి చంద్రయ్య, పాపయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు బాతరాజు వంశీ, జక్కల సతీష్, బూడిద వెంకటేష్, మెట్టు శివ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో అర్ధరాత్రి భారీ వర్షం

- ఉరుములు, మెరుపులతో పిడుగుపాటు
- కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫారం, టీవీలు, ఫ్యాన్లు
- విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించిన విధంగానే ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించిన నేపథ్యంలో. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శనివారం అర్ధరాత్రి 12 : 05 నిమిషాల నుండి అర్ధరాత్రి 2 గంటల వరకు భారీ వర్షం కురుసింది. ఉరుములు మెరుపులతో భారీ ఈదురుగాలతో వర్షం పడింది. భారీ వర్షం కారణంగా మిర్యాలగూడ పట్టణంలోని సీతరంపురం, ముత్తిరెడ్డి కుంట, బంగారిగడ్డ, శబునాగర్, రాంనగర్, తాళ్లగడ్డతో పాటు కొన్ని లోతట్టు ప్రాంతాలలోని కొన్ని కాలనీలో రోడ్లపై మూరికి నీరు ప్రవహించగా మరికొన్ని చోట్ల గడప మెట్ల వరకు నీరు చేరిందని ఆయా కాలనీవాసులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా భారీ వర్షాల కారణంగా అర్ధరాత్రి 1.50 గంటల సమయంలో విద్యుత్ సరఫరా కొన్ని కాలనీలలో నిలిచిపోయింది. అకాల వర్షాల కారణంగా ప్రజలు పలుచోట్ల ఇబ్బందులకు గురైనారు. భారీ వర్షాల కారణంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో ఆదివారం తెల్లారుజామున కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో గ్రామంలోని, విద్యుత్ ట్రాన్స్‌ఫారం, టీవీలు, ఫ్యాన్లు, విద్యుత్ మీటర్లు పూర్తిగా కాలిపోయి సుమారు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫారం కాలిపోవడంతో విద్యుత్ సరఫరాను చుట్టుపక్కల గ్రామాలలో అధికారులు నిలిపివేశారు. పిడుగు పాటు గురై నష్టం జరిగిన ప్రదేశాన్ని చుట్టుపక్కల గ్రామాల వారు సందర్శించి పరిశీలిస్తున్నారు. భారీ వర్షాలతో పిడుగుపాటు పడడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం | సెప్టెంబర్ 04, 2023 | www.navatelangana.com

వధూవరులను ఆశీర్వదించిన మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య కుమారుడు సంతోష్ వివాహ మహోత్సవానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మాజీ జెడ్పీటీసీ మూారగుండ్ల లక్ష్మయ్య, సూర్యాపేట కిరాణా,ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మిడిలక్ష్మీనారాయణలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



గిరిజనులకు ఎస్టీబంధు ప్రకటించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ముఖ్యమంత్రి కేసీఆర్ సమాజంలో అణగారిన వర్గాలైన ఎస్టీలకు ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశంతో వెంటనే ఎస్టీబంధును ప్రకటించి రూ.10 లక్షల ఆర్థికసాయం అందజేయాలని కాంగ్రెస్ అనుబంధ ఎస్టీ సెల్ మండల శాఖ అధ్యక్షులు గుగులోత్ ప్రేమ్‌ప్రసాద్, నాయకులు ధరావత్ రామోజీ డిమాండ్ చేశారు.శనివారం వారు మున్సిపల్‌కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ దళితుల మాదిరిగానే దళితబంధు పేరుతో ఆర్థికసాయం అందజేసిన ముఖ్యమంత్రి గిరిజనులను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు.దళిత,గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపేందుకే కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిందని వారు అన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రేషన్ కార్డులు మంజూరు చేయండి సారూ..!

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ప్రభుత్వ పథకాలకు అర్హతకు ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుంది. అలాంటి ఎంతో ప్రాధాన్యత ఉన్న రేషన్ కార్డుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. దీని మూలంగా పేదలు అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు.దీంతో పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఏ సంక్షేమ పథకానికైనా అర్హత రేషన్‌కార్డు తప్పనిసరి.నేటికీ జిల్లావ్యాప్తంగా వేలాదిమంది ప్రజలురేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు కావొస్తున్నా నేటికీ ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వలేదు.ప్రతిఏడాది కుటుంబాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి అనుగుణంగా రేషన్‌కార్డుల సంఖ్య మాత్రం పెరగడం లేదు. పేదలు రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులను చేసుకోవడం తప్ప చేసేది ఏమీ లేక అరో లక్ష్మణ అంటూ కాలమెళ్లదీస్తున్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో జిల్లావ్యాప్తంగా అనేకమంది నూతనంగా వివాహాలు చేసుకున్నవారు.పెండ్లి తర్వాత ఉమ్మడి కుటుంబం నుండి వేరుపడిన కుటుంబాలు వేలసంఖ్యలో ఉన్నాయి.కానీ వారికి నేటికీ రేషన్‌కార్డులు లేవు. రేషన్ కార్డు కావాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ పేదలు చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కొత్తగా వివాహం చేసుకొని పిల్లలు పుట్టి ఏండ్లవుతున్నా రేషన్ కార్డులు వారికి



లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం అందడం లేదు.



అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి
సీపీఐ(ఎం)మండల కార్యదర్శి అవిరే అప్పయ్య

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అనేకమంది పేదలురేషన్ కార్డులు లేక అనేక అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క కుటుంబానికి రేషన్‌కార్డు లివ్వలేదు.దీంతో అర్హులైన పేదలు సంక్షేమ పథకాలను కోల్పోతున్నారు. కాబట్టి ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



రేషన్‌కార్డు లేక పోవడంతో గృహలక్ష్మీ పథకాన్ని కోల్పోయాం
నవిలరవి- ఏపూర్

నాకు వివాహమై ఐదేండ్లవుతున్నప్పటికీ నేటికీ రేషన్ కార్డు మంజూరు కాకపోవడంతో బియ్యం రావడం లేదు.నాకు నా భార్యతో పాటుపుట్టిన పిల్లలకు బియ్యం ఇవ్వడం లేదు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకుందామంటే రేషన్ కార్డు లేకపోవడంతో నాకు గృహలక్ష్మి ఇండ్లు దరఖాస్తు అర్హత కోల్పోయాం.ప్రభుత్వం నాకు వెంటనే రేషన్‌కార్డు ఇవ్వాలని కోరుతున్నా.



సీపీఐ(ఎం) నాయకులు బుచ్చయ్యచారి మృతి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అలుగూరి బుచ్చయ్యచారి(84)ఆదివారం గుండెపోటుతో మరణించినారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను 15 రోజుల క్రితం హైదరాబాద్ కేర్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించటంతో వైద్యశాలలోనే తుదిశ్వాస విడిచారు. బుచ్చయ్యచారి సీపీఐ(ఎం) సభ్యులుగా కొనసాగుతున్నారు. వీరి కుటుంబానికి కరుడుకట్టిన కమ్యూనిస్టులుగా గ్రామంలో మంచి పేరుంది. ఆయన తండ్రి అలుగూరి వీర నారాయణ మునగాల జమీందారీ వ్య తిరేక పోరాటంలో పాల్గొన్నారు. ఉప్పుల రామయ్యతో కలిసి ఉద్యమాల్లో పనిచేసిన చరిత్ర ఉంది. తల్లి అలుగూరి సావిత్రమ్మ స్వాతంత్ర్య సమరయోధురాలు. బుచ్చయ్యచారికి భార్య ముగ్గురు కుమారులు కుమార్తె ఉన్నారు. ఆయన అంత్యక్రియలు సోమవారం మునగాలలో నిర్వహిం చనున్నట్లు కుమారులు వీరనారాయణ, హరినాథ్ బాబు, గిరి తెలిపారు. బుచ్చ య్యచారి మృతి బాధకరమని పలువురు పార్టీ నాయకులు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, పార్టీ గ్రామశాఖ మండల కమిటీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

దోమల నివారణా మందు పిచికారీ

నవతెలంగాణ-నూతనకల్

వానాకాల సమయంలో దోమలు తీవ్రత గమనించిన మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం దోమల నివారణ మందును పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల తీవ్రతతో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. తాము నివసిస్తున్న పరిసర ప్రాంతాలలో నీటి నిలువ లేకుండా ఉంచి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.



వల్లభాపురం యువజనసంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని వల్లభాపురం గ్రామంలో ఆదివారం వల్లభాపురం యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్యక్షులుగా గోనెల శివకుమార్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యూత్ అధ్యక్షుడు గోనెల శివకుమార్ మాట్లాడుతూ వల్లభాపురం గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని, గ్రామాభివృద్ధిలో యువత ముందుండాలన్నారు.యూత్ అధ్యక్షునిగా ఎన్నుకోవడానికి సహకరించిన యూత్ సభ్యులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు కుంభం సతీష్, కార్యదర్శి గుండు నరసయ్య, కోశాధికారి ఊరడి రామరాజు, యూత్ సభ్యులు జీడిమెట్ల అరవింద్,ఎస్‌కె.పాషా, మోగదాల వినోద్, మల్లెబోయిన వీరస్వామి, యాట సాయి, సింగారపుమహేష్, సింగారపు రాజేష్, పప్పులఉపేందర్ పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్మికుల కుటుంబాలకు కొండంత అండగా ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ నిలుస్తున్నాడని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గోరంట్ల ఉప్పలమ్మ అనే భవన నిర్మాణ కార్మికురాలు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి 3 లక్షల రూపాయలను అతి త్వరలో ఎమ్మెల్యే సహకారంతో అందజేస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఫ్యాక్షన్ రాజకీయాలతో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గాన్ని నేడు సస్యశ్యామలం చేసిన ఘనత ఎమ్మెల్యేదేనన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన గ్రామకార్మిక విభాగం అధ్యక్షునిగా సైదులు, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న,ఎంపీటీసీ మట్టపల్లి కవితాకుమార్, ఉపసర్పంచ్ మోదాల పరమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాకరాములు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ

- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- బోనాలతో తరలివచ్చిన మహిళలు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ వేడుకలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం లో ఆయన ప్రత్యక్ష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య నివాసం లో తొలి బోనమెత్తి పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామదేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. బోనాల సమయం అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని విశ్వసిస్తారని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సుల తో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో తాళ్లగడ్డ ప్రాంతం బాంగారుగడ్డగా మారిందన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు బైరు వెంకన్నగౌడ్ మంత్రిని ఘనంగా సన్మానించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకొని ముత్యాలమ్మ కు బోనం సమర్పించారు.ఈ



కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, చిరివెళ్ల శభరి, బైరు దుర్గయ్యగౌడ్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, కక్కిరేణి నాగయ్యగౌడ్, బూర బాలసైదులుగౌడ్, అనంతుల యాదగిరిగౌడ్, కటికం శ్రీనివాస్‌గౌడ్,దేశగాని శ్రీనివాస్‌గౌడ్, వల్స వెంకన్నగౌడ్, గోపగాని వేణుగౌడ్, ఎల్గూరి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

మ్యూజియం భవనం పనులను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని పనిగిరి గ్రామంలో ఉన్న బౌద్దుని మ్యూజియంను భద్రపరచటం కోసం బౌద్దుని గుట్ట కింద నూతనంగా తాత్కాలిక మ్యూజియం భవనం ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యూజియం భవనం ఏర్పాటు పనుల గురించి అధికారులు, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన మ్యూజియం భవనంను నిర్మించాలని వారిని ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకుని ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఓటు హక్కు నమోదు వివరాలను బీఎల్‌ఓల నుండి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, పురావస్తు శాఖ ఏడి నాగరాజు, పంచాయతీరాజ్ డీఈ కొండయ్య, ఏఈ రవికుమార్, ఆర్ఐ లక్ష్మీనారాయణ, సర్పంచ్ గట్టు నరసింహారావు, సిబ్బంది యాకయ్య, కార్తీక్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి ప్రజలందర్నీ చల్లగా చూడాలి

నవతెలంగాణ-సూర్యాపేట

అమ్మవారి దీవెన సూర్యాపేట పట్టణ ప్రజలందరిపై వుండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో జరిగిన బోనాల పండుగలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన్ను కాంగ్రెస్ జిల్లా నాయకులు శెనగాని రాంబాబుగౌడ్ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి గౌడ కులస్తుల ఆరాధ్య దైవమన్నారు.అనేక సంవత్సరాల నుండి గౌడ కులస్తులు ముత్యాలమ్మ గుడికి వచ్చి అమ్మవారికి మొక్కుకుని తాటిచెట్టు ఎక్కి కల్లు గీసి, మొదటి కల్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయంగా జరుగుతుందన్నారు.అమ్మవారి దీవెన సూర్యాపేట పట్టణ ప్రజలందరిపై వుండాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పెద్దిరెడ్డి రాజా, గట్టు శ్రీనివాస్, నేరెళ్ళ మధు, సైదిరెడ్డి, రమేష్‌నాయుడు, గోపగానిగిరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సూర్యాపేట పట్టణ లేడీస్ టైలర్స్ యూనియన్ ఏకగ్రీవం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ లేడీస్ టైలర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పట్టణ లేడీస్ టైలర్స్ సమావేశంలో ఈ ఎన్నిక చేశారు. పట్టణ లేడీస్ టైలర్స్ యూనియన్ అధ్యక్షురాలిగా శృతిటైలర్స్ డి.చంద్రకళ, ఉపాధ్యక్షులుగా పప్పీ టైలర్స్ కీర్తి వెంకటేశ్వర్లు, సెక్రెటరీగా విజయ టైలర్స్ జగదీష్, శీతల్ టైలర్స్ విజయ్, జాయింట్ సెక్రెటరీగా రాంస్ టైలర్ చంద్రశేఖర్, ట్రెజరర్‌గా వీనస్ టైలర్స్ సంపత్, సభ్యులుగా ఇందూ టైలర్స్ శివాని, శ్రీలత టైలర్స్ శ్రీలత, నైస్ టైలర్స్ సుమలత, జ్యోతి టైలర్స్ ఎస్‌కె.అయేషా, మనీ టైలర్స్ స్వాతి, సాయి వీనస్ టైలర్స్ కమలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ లేడీస్ టైలర్స్‌కు ఎలాంటి సమస్యలు ఉన్నా అందరం కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకొని యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తీర్మానించుకున్నారు.నూతనంగా ఎన్నికైన పట్టణ లేడీస్ టైలర్స్ యూనియన్ కార్యవర్గానికి పలువురు టైలర్లు, బట్టల దుకాణదారులు అభినందనలు తెలిపారు.



రైతులకు సౌరశక్తి పరికరాలపై అవగాహన



నవతెలంగాణ-గరిడేపల్లి

సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్ హైదరాబాద్‌కి చెందిన బీఎస్సీ డిగ్రీకోర్సు విద్యార్థులు ఆదివారం రైతులు సౌరశక్తి పరికరాలపై గడ్డిపల్లి గ్రామంలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సూర్యకాంతి నుంచి వచ్చే సౌరశక్తి ఎలా ఉత్పత్తి అవుతుందో దానిని రైతులు ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అని అవగాహన కల్పించారు. సోలార్ లైట్, సోలార్ ఇరిగేషన్ సిస్టమ్, సోలార్ డ్రైయర్ గురించి మోడల్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అవి ఏ విధంగా పనిచేస్తాయి దాని వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. సౌరశక్తి ఫలకాలను ఇన్స్టాల్ చేసుకోవడానికి ఎంత ఖర్చు అవుతుందో వివరించారు. సౌరశక్తి కోసం గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రజలు కిషన్, వెంకటేష్, అశోక్‌కుమార్, నిషిత్, తరుణ్, నాగేష్, వీరమ్మ రావేష్, విద్యార్థులు శ్వేత, స్నేహ, అక్షిత, సింధూజ, షర్మిత, మధుమిత, రజిత, నాజ్నీన్, పుష్ప పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఘనసన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నయానగర్ చెర్చిలో టీచర్స్ డే పురస్కరించుకొని రెవరెండ్ వీ.యేసయ్య పాస్టర్ ఆధ్వర్యంలో 15 మంది టీచర్లను ఘనంగా ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావిభారత పౌరులుగా వారి చేతుల మీదుగా ఎంతోమంది ఇంజనీర్లు డాక్టర్లు వ్యాపారవేత్తలు జ్ఞానవంతులుగా తీర్చిదిద్దబడి దేశానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. అనంతరం నడిగూడెం మండల ఎంపీపీ జ్యోతి మధు బాబు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కోటయ్య మాస్టర్, గిరిజన ఉపాధ్యాయ సంఘము ఉపాధ్యక్షులు జగ్గునాయక్, తబిత విజయానంద్, ద్రాక్షవల్లి అజయానంద్, రాణి శ్యామ్, భాగ్యశ్రీ కోటయ్య, ఏనోస్, గురునాథ్, జ్యోతి ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ జాన్, మేరమ్మ, శార ప్రమీల, జ్యోతి, మోజస్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతీ,సంప్రదాయాలకు నిలయం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పండుగలు ఆయన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని గోవిందపురంలో ఉన్న గంగమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగలు గ్రామస్తులంతా సంతోషంగా నిర్వహించుకోవడం ఆనందదా యకమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష , కార్యదర్శులు చిట్యాల అమర్ నాదరెడ్డి, బెల్లంకొండ అమర్, జేఎస్ డీ సైదులు, జక్కుల వీరయ్య, దొంగారి మంగమ్మ, గుండా పని కుమారి తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శమని హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో ముత్యాలమ్మ, అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ గుడులను పట్టించుకున్న నాథుడే లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాంతాలు వర్గాల వారీగా నిర్మించే ప్రతి దేవాలయానికి ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందని అన్నారు. మతాలకు, అతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడం అనేది తెలంగాణలో మినహా మరెక్కడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నరేశ్‌ను పరామర్శించిన అద్దంకి దయాకర్

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స అనంతరం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నరేశ్‌ను ఆదివారం టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు వేర్వేరుగా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ కిసాన్ సెల్ చైర్మెన్ దాచేపల్లి వీరశేఖరయ్య, దొంగరిరవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకీడులో కులం పేరుతో దూషణలు

- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో
- విచారణ చేస్తున్నాం : ఎస్ఐ

నవతెలంగాణ-పాలకీడు

కులం పేరుతో ఓ వ్యక్తిని దూషించిన సంఘటన మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆగస్ట్ 8 న పాలకీడు గ్రామానికి చెందిన మీసాల రాజశేఖర్‌ను, అదే గ్రామానికి చెందిన కొమర వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వ్యవసాయ భూమి వద్ద కులం పేరు పెట్టి దూషించి, నానా బూతులు తిట్టాడని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 25 రోజులు అవుతున్న పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయలేదని బాధితుడు రాజశేఖర్ ఆరోపించారు. ఆదివారం బాధితుడు వీడియోని సోషల్ మీడియాలో పెట్టి తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. ఇదిలా ఉండగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి జితేందర్‌రెడ్డి ఈ కేసు విషయాన్ని స్థానిక ఎస్సై దృష్టికి తీసుకెళ్లినా బాధితునికి న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా బాధితున్ని కులం పేరుతో దూషిస్తూ, బూతులు తిట్టిన వీడియోలు ఉన్నా పోలీసులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. బాధితునికి న్యాయం జరిగే వరకు పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి ఈ కేసును తీసుకెళ్తామని తెలిపారు. స్థానిక ఎస్సై లింగయ్య వివరణ కోరగా బాదితుడు రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. కేసు విషయంలో తగు విచారణ చేస్తున్నట్టు స్పష్టం చేశారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సన్మానం

నవతెలంగాణ-చివ్వెంల



ఇటీవల వెలువడిన ఎస్సై ఫలితాల్లో అర్హత సాధించి ఎస్సైగా ఎంపికైన గుంజలూరు గ్రామానికి చెందిన వీరబోయిన సైదులు కు ఆదివారం మండలంలోని గుంజ లూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌర సన్మానం నిర్వహించారు.వీరబోయిన సైదులుతో పాటు తండ్రి వెంకన్న, తల్లి లింగమల్లమ్మను సర్పంచ్ సుంకరి లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ దొనకొండ సైదులు, గ్రామపెద్దలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుంకరి హన్మంతరావు, వీరయ్య, వెంకటేశ్వర్లు,లింగారెడ్డి, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై చర్చ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, కోదాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న 308 పోలింగ్ కేంద్రాలలో సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాల గుర్తించడం, రక్షణ ఏర్పాట్ల గురించి చర్చించారు. అదేవిధంగా 29 రోడ్ మ్యాప్‌లను గుర్తించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని తహసిల్దారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | సెప్టెంబర్ 04, 2023 | www.navatelangana.com

నేడు ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండలకార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి కోరారు.ఆదివారం మండలపరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో పార్టీ శాఖ సమావేశం అందల శ్రీను అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మతాలను ప్రేరేపిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరల పేరుతో ప్రజలపైన అధికభారం మోపుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాలమధు, గూడూరు బుచ్చిరెడ్డి ,నాయకులు అశోక్,భిక్షపతి, గంగారెడ్డి, నర్సింహ, నర్సిరెడ్డి,యాదయ్య, బాత్క భిక్షపతి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసచారి**

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి విమర్శించారు.ఆదివారం మండలంలోని చేరిగూడెం గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను మలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నాయకులు కడ్తాల భిక్షం,బద్దం మల్లారెడ్డి,వి.బసవారెడ్డి, బండారు మల్లారెడ్డి, యాదిరెడ్డి,ఎస్.సతిరెడ్డి,కె.అంజయ్య,రాచకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ వున్నా.. సేవలు సున్నా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పేద ప్రజలకు అందాల్సిన సేవలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్ని వసతులు వున్నా సరైన సేవలు సామాన్యులకు అందడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా రోగులను అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు తరలించే సమయంలో అంబులెన్సు కోసం వేల రూపాయలు ప్రయివేటు అంబులెన్సులకు చెల్లించాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే ప్రభుత్వ అంబులెన్సు వున్నా, నిర్లక్ష్య వైఖరి వల్ల వున్నా ఉపయోగం లేకుండా మూలన పడి ఉంటుంది. పేరుకు అంబులెన్సు ఉన్నా ఆపద సమయంలో హైదరాబాద్‌కు మెరుగైన చికిత్స కోసం వెళ్ళాలంటే అంబులెన్సుకు రూ.6500 నుండి రూ.7000 వరకు బాధితులు చెల్లించాల్సి వస్తుంది.వెంటనే అంబులెన్సును అందుబాటులోకి తీసుకొచ్చి పేద ప్రజలకు సేవలందించాలని స్థానికులు కోరుతున్నారు.

పెరుగుతున్న ధరలను నియంత్రించాలి

నవతెలంగాణ-గుండాల



మోత్కూరులో...



గుండాలలో...

నిరంతరం అడ్డూఅదుపూలేకుండా పెరుగుతున్న పెట్రోల్,డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను కేంద్రం నియంత్రణ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని సీపీఐ(ఎం)గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం సీపీఐ(ఎం) జాతీయ కమిటీ పిలుపు మేరకు మండలంలోని నూనెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఎర్రజెండాలను ప్రదర్శించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదయ్య, పుల్లయ్య,ఎల్లయ్య, శోభ,యాదమ్మ పాల్గొన్నారు.

మోత్కూరు: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం విమర్శించారు. మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో ఆపార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, తెలిపారు.ఉద్యోగాలు లేక నిరుద్యోగంతో యువత తీవ్ర నిరాశ, నిస్పృహలో ఉందని, కుటుంబాలను పోషించుకోవడానికి నానాఅవస్థలు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోయిందని, కోటి ఉద్యోగాలు ఇస్తామన్న హామీని గాలికొదిలేశారని,కార్పొరేట్ల కొమ్ముగాయడం, కార్మికుల పొట్టకొట్టేలా లేబర్ కోడ్లను తేవడంతో ఉద్యోగాలు కోల్పోయి కార్మికులు వీధిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లుయాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు దడిపెల్లి ప్రభాకర్, ఎన్నం వెంకట్‌రెడ్డి, రాములమ్మ, శోభ, విజయ, అలివేలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని తుర్కపల్లి, మాదాపూర్,ములకలపల్లి,కొండాపూర్ గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తూటి వెంకటేశం ,దేవరకొండ రాజు, కడియాల నాగులు ,సిల్వర్ పెంటయ్య, కోట నాగరాజు, నరేష్, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు హెల్ప్‌లైన్ నెంబర్

- **డీఈఓ కె.నారాయణరెడ్డి**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ యజమానుల కింద పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు బదిలీలకు సంబంధించి సందేహాలను నివృతి చేసుకునేందుకు హెల్ప్ లైన్ నెంబర్ 9848026032 సంప్రదించాలని డీఈఓ కె.నారాయణరెడ్డి తెలిపారు.ఈనెల 15వ తేదీన నిర్వహించే టెట్ 2023 పరీక్షకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 9010 772080 సంప్రదించాలని కోరారు.

దొడ్డికొమరయ్య సినిమా నిర్మాణ జిల్లా కమిటీ చైర్మెన్‌గా శెట్టి బాలయ్యయాదవ్



నవతెలంగాణ-భువనగిరి

ప్రముఖ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జీవిత విశేషాలను పొందుపరుస్తూ సమాజానికి ఒక చక్కటి సందేశాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో సినీ దర్శకులు ఎం.సేనాపతి తన తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈరోజు స్థానిక ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మందుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంచారజాతుల తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్లి యాదగిరిరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులు పాల్గొని దొడ్డి కొమరయ్య చిత్రం నిర్మించుటకు తమ యొక్క సలహాలు సహకారాలు అందించుటకు తగు సూచనలు అందజేసినారు. వక్తలు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జీవిత విశేషాల గురించి తమ ప్రసంగంలో తెలియజేస్తూ ఈ చిత్రాన్ని తెలంగాణ వాతావరణంలో తెలంగాణ సాంప్రదాయాలు కలలు ఉట్టిపడే విధంగా ముందు తరాల వారికి ప్రేరణగా నిలిచే విధంగా నిర్మించాలని దర్శకుడు ఎం. సేనాపతికి సూచించారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు కూడా తమ వైపు నుండి అందిస్తామన్నారు. హాజరైన అన్ని కుల సంఘాల ప్రతినిధులు దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్గా స్థానిక తెలంగాణ ఉద్యమ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఈ కమిటీ ఆధ్వర్యంలో ఈ జిల్లాలో జరుగుతాయని దర్శకుడు సేనాపతి ఈ సమావేశంలో స్థానిక జెడ్పిటిసి బీరు మల్లయ్య , స్థానిక ఎంపీపీ వెంకటస్వామి, శెట్టి బాలయ్య యాదవ్, అతికం లక్ష్మీనారాయణగౌడ్, పుట్ట వీరేశం యాదవ్ , తాడూరి అంజయ్య, బొంత సుధాకర్ , బెల్లి చంద్రశేఖర్ యాదవ్, వార్డు కౌన్సిలర్ పంగిరెక్కల స్వామి , వడ్డిచెర్ల కృష్ణ యాదవ్, తాళ్ల కిరణ్‌కుమార్, ధరావత్ రవి నాయక్ , సంతోష్‌నాయక్, ఆవుల వెంకటయ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

నేతాజీ యువజన సంఘం అధ్యక్షులుగా దేప శ్యాంసుందర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



దండు మల్కాపురం నేతాజీ యువజన సంఘం అధ్యక్షులుగా ఆదివారం దేప శ్యాంసుందర్ ముదిరాజ్‌తో పాటు ఆయన పాలకవర్గ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు.దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.రాబోయే రోజులలో సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.నేతాజీ యువజన సంఘం మాజీ సభ్యులు మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్ సమకూర్చిన జిమ్మును తన కుమారులతో కలిసి దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్,రాచర్ల ఈశ్వర్,మహేష్,రాజు, దిలీప్ చారి,వెంకటేష్ గౌడ్,నరేష్ యాదవ్,శివరామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు నిత్యావసర ధరలను తగ్గిస్తామని హామీ చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాటను పూర్తిగా విస్మరించారని డీవైఎఫ్ఐ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నేత బొమ్మకంటి లక్ష్మీనారాయణ, యాదగిరి,అశోక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్‌రాంరెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నవతెలంగాణ-మోత్కూరు

మోతె వెంకట్‌రాంరెడ్డి సీపీఐ(ఎం), ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్‌రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట్‌రాంరెడ్డి చిన్ననాటి నుంచే సీపీఐ(ఎం)లో చేరి క్రియాశీలకంగా పని చేస్తున్నారని, ప్రజా సమస్యలపై ఆయన ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ పాటిమట్ల గ్రామశాఖ తరపున కుటుంబానికి రూ.5 వేల సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు రాచకొండ కనకయ్య, కురిమేటి యాదయ్య, దడిపెల్లి ప్రభాకర్, రాచకొండ సుధాకర్, బండి రవి, పోచబోయిన అనిల్, దొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

మోతె వెంకట్‌రాంరెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పాటిమట్ల గ్రామశాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు రూ.4 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెబోయిన మల్లేష్, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మి నర్సింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బండి రాజు,



మండల కార్యదర్శి గిరగాని శ్రీనివాస్, నాయకులు బండ వెంకట్‌రెడ్డి, మోతె విజయరెడ్డి, మోతె రాధాకృష్ణారెడ్డి, దొండ వెంకన్న, దొండ మల్లేష్, రాచకొండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ఏరంగంలోనైనా సాధించొచ్చు

- **ట్రినిటీవిద్యాసంస్థల చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు**

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్నా విద్యతోనే సాధ్యమవుతుందని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు అన్నారు. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు. విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులపాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు.దేశానికి వెన్నెముక లాంటి ఉపాధ్యాయ వృత్తి సేవలు సదా స్మరణీయమైనవన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తిదాతగా, మార్గదర్శిగా భావించి పాఠశాల, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తేవాలన్నారు.పదో తరగతి 10 జీపీఏ సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రచార కార్యదర్శి గిరిధర్‌గౌడ్, సమన్వయకర్తలు శివరాణి, శ్రీవాణి, మంజుల, స్వప్న, కొండమ్మ, సునీత, మాధవి, జ్యోతి, లవకుమారి, స్వరూప, అంజలి పాల్గొన్నారు.

ఎన్నికల డ్రామా చేస్తున్న ఎమ్మెల్యే

- **నేడు ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుంటాం**

నవతెలంగాణ-మోత్కూరు

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రస్తుతం శంకుస్థాపనల పేరుతో ఎన్నికల డ్రామా చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పర్రెపాటి యుగందర్ ఆరోపించారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు ఎన్నికల్లో మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఆర్టీసీ బస్ డిపో, అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయిస్తానని హామీలిచ్చారని తెలిపారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించే బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయించకపోవడంతో అసంపూర్తిగా ఉందని, ప్రాథమిక ఆస్పత్రి అప్ గ్రేడ్ చేయించలేదని, మినీ ట్యాంక్ బండ్ నాసిరకం పనులతో దెబ్బతిన్నదన్నారు. మెయిన్ రోడ్డు వెడల్పు చేయకుండానే డివైడర్ కట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ డివైడర్ నిర్మాణంలో నాణ్యత లోపించడంతో ప్రారంభించకముందే దెబ్బతింటుందని తెలిపారు. గాంధీనగర్ కాలనీలో బస్తీ దవాఖానాకు స్వంత భవనం లేక ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు ఓట్ల కోసం రోడ్డు వెడల్పు కోసం శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో 2018లో అంబేద్కర్ భవనం కోసం వేసిన శిలాఫలకం వద్ద చెట్లు మొలిచాయని, గ్రామంలో దళితుల జనాభా లెక్కలు తక్కువగా నమోదు చేయడంతో ఆ గ్రామ దళితులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎన్నికల సమయంలో మోసం చేసే కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల హామీలను అమలు చేయనందుకు నిరసనగా సోమవారం జరిగే ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుంటామని, పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి

- **కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



కాంగ్రెస్‌తోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్టలోని బీర్ల నివాసంలో ఆదివారం, తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామం నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరారు. సుమారు 50 మంది యువకులు బీర్ల ఐలయ్య సమక్షంలో పార్టీలోకి చేరారు, ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గతంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు ఖాళీ స్థలం ఉంటే ఆరు లక్షల రూపాయలతో ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబునాయక్, బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలంయాదవ్, సైదాపురం ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, కచారం ఎంపీటీసీ రాంరెడ్డి, తుర్కపల్లి కాంగ్రెస్ యూత్‌మండల ప్రధాన కార్యదర్శి వల్లేపు రమేష్, నాయకులు బరిగే నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు భిక్షపతి, వీరారెడ్డిపల్లి 54 బూత్ అధ్యక్షులు వల్లేపు శ్రీనివాస్, గంధమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు, ఐలేష్, గ్రామ శాఖ అధ్యక్షులు, వీరారెడ్డిపల్లి నాయకులు, మహేష్, క్రాంతి పాల్గొన్నారు.

మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ మొదటి జిల్లా మహాసభను విజయవంతం చేయండి

జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ మొదటి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ కోరారు.భువనగిరి పట్టణంలోని స్థానిక ముస్లిం మైనారిటీ షాదీఖానలో ఎంజేఎఫ్ మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబత్తిని మత్యాస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ జిల్లా మాట్లాడుతూ ఎంజేఎఫ్ మొదటి జిల్లా మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మైనారిటీ షాదీఖానలో ఈనెల 12వ తేదిన ఉదయం 10 గంటలకు మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.సమావేశానికి అధికార, ప్రతిపక్ష నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన ఎంజేఎఫ్ జిల్లా కమిటీని సన్మానించనున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో ఎంజేఎఫ్ సభ్యులు సిరిల్,వేను షేఖ్ అజీజ్,రషీద్,సుజావద్దీన్ జాకిర్ హుస్సేన్ పాల్గొన్నారు.





కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాదులో జరిగిన పద్మశాలి రాజకీయ శంఖారావంలో హైకోర్టు అడ్వకేట్, ఆలేరు మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ బహిరంగ సభకు ఆలేరు నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరయ్యారు.

వివాహావేడుకలలో డీసీసీబీ చైర్మెన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆదివారం, ఆలేరు నియోజకవర్గపరిధిలోని పలువురి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు యేలగల కుమారస్వామి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి పోతాం శెట్టి వెంకటేష్ హాజరై మాట్లాడారు. యాదాద్రి మున్నూరు కాపు జర్నలిస్టుల ఐక్యత చాటడానికి చలో హైదరాబాద్ తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ద్వితీయ ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 6వ తేదీన హైదరాబాదులో జరిగే జర్నలిస్టు హక్కుల సాధనకై యాదాద్రి నుండి ప్రతి ఒక్క మున్నూరుకాపు జర్నలిస్టులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆవుల సురేందర్, కందుల శ్రీనివాస్, పాశం నవీన్,ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మత్స్యగిరికి సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక అవార్డు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన గ్రంథాలయ చైర్మన్, తెలుగు టీచర్ కోమటి మత్స్యగిరి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం అవార్డు అందుకున్నారు. మత్స్యగిరి తెలుగు టీచర్‌గా ఛత్రపతి కలం పేరుతో రచనలు చేస్తూ సాహితీ కార్యక్రమాలతో తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి పుడమిసాహితీ వేదిక సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారం-2023 అవార్డుకు ఎంపిక చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్స్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి, కావూరి శ్రీనివాస్‌శర్మ, కంచర్ల శ్రీనివాస్‌రావు, గిడుగు వెంకటేశ్వరశర్మ, మున్నెల్లి శివ శంకరయ్య చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. తనను గుర్తించి అవార్డు అందజేసి సన్మానించిన పుడమి సాహితీవేదికకు, జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్ రెడ్డికి అవార్డు గ్రహీత కోమటి మత్స్యగిరి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అర్బయీన్ మాతం ప్రదర్శన

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ప్రవక్త మహమ్మద్ (స.అ) మనువడు ఇమాం హుసేన్ (అ. స) ఆయన అనుచరులు 72 మంది బలిదానాన్ని స్మరిస్తూ (40 రోజులు, వారాలు) అర్బయీన్ పురస్కరించుకుని మాతం ప్రదర్శన నిర్వహిస్తామని,సోమవారం 4న మధ్యాహ్నం 4గంటలకు ఖిల్లా పీర్ల చవడి నుంచి జంప్ ఖానగూడెంలోని హజ్రత్ అబ్బాస్ పీర్ల కొట్టం మీదుగా,ఖాజీ మోహల్లా బీబీ కా అలావా పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన ఉంటుందన్నారు. యువత కత్తులతో ఎదను బాదుకుంటూ విషాద గీతాలు నోహా, మర్సియా పఠిస్తారని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో షియా సంఘం అధ్యక్షుడు సయ్యద్ రజా హుసేన్, ప్రధాన కార్యదర్శి కల్బే హుస్సేన్, ప్రతినిధులు లాయక్ అలి, మహేది హుస్సేన్, హైదర్ అలీ, తఖీ హుస్సేన్, సజ్జాద్, అస్గర్ , అద్నాన్ రజా, బాసిత్ అలి, ఆఘా మహెది పాల్గొంటారని పేర్కొన్నారు.

5న భువనగిరిలో బీసీల సింహగర్జన

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 5న జిల్లా కేంద్రంలోని సుమంగని ఫంక్షన్‌హాల్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సింహగర్జన నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నర్సింహస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
సోమవారం | సెప్టెంబర్ 04, 2023 | www.navatelangana.com

ఉత్తమ మహిళా రైతు అవార్డు ప్రదానం

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన నారెడ్డి తారా దేవికి జయశంకర్ యూనివర్సిటీ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఉత్తమ మహిళా రైతు అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏరువాక శాస్త్రవేత్తలు మధుశేఖర్, అనిల్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి సునీత హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలవాలని పోస్టర్ రిలీజ్

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో గొంగిడి నివాసంలో ఆదివారం, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా మరోసారి గెలవాలని యాదగిరిగుట్ట పార్టీ ఆఫీసులో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెళ్లి అత్యధిక మెజారిటీతో బీఆర్ఎస్‌ని గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని కుటుంబం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్ డెయిరీ డైరెక్టర్ చింతలపూడి వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పల్లె సంతోష్‌గౌడ్, జాల సర్పంచ్ మధుసూదనరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తోట భరత్‌కుమార్, మంత్రాల సుమన్, మహేంద్ర యువసేన మాజీ అధ్యక్షుడు దేవనపల్లి మహేష్, నవీన్, ఉప్పలయ్, బేగంపేట మహేంద్ర యువసేన అధ్యక్షులు సింగిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఉపాధి కూలీలకు కష్టకాలమే

- సెప్టెంబరు ఒకటి నుంచి ఆధారిత చెల్లింపులకు సిద్ధమైన ప్రభుత్వం

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నో పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదలు సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విధానాల వల్ల, జీవుల వల్ల రోజు రోజుకు ఉపాధి హామీ కూలీలకు పని దొరికే పరిస్థితి తక్కువైందని పని దొరికిన డబ్బులు గ్యారెంటీగా వారం వారం వస్తాయనే పరిస్థితి లేకుండాపోయింది.



మోడీ 9 ఏండ్ల కాలంలో అనేక ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్‌పరం చేస్తూ కార్పొరేట్‌శక్తులకు కట్టబెడుతున్నట్టే.వ్యవసాయరంగాన్ని దాని ఆధారిత రంగాలతో పాటు ఎలాంటి చదువుకు, నైపుణ్యతను సంబంధం లేకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రజలకు కొనుగోలు శక్తిని పెంచడానికి ఆనాటి యూపీఏ ప్రభుత్వం వామపక్షాల పోరాట ఫలితంగా ఉపాధి చట్టాన్ని 2005 సంవత్సరంలో తీసుకొచ్చింది. ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని, చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని, పనిముట్లు అందించాలని అనేక విధివిధానాలను రూపొందిస్తూ చట్టంప్రవేశపెట్టగా ఆ చట్టం ద్వారా దేశంలో కోట్లాదిమంది ప్రజలు ఉపాధి చట్టంలో ఉపాధి పొంది ఆర్థిక స్థితిగతులలో మార్పులు వచ్చి కుటుంబానికి రెండు పూటల భోజనం అందిస్తున్న పరిస్థితి ఉన్నది.ఈ చట్టం ప్రస్తుతం విజయవంతంగా కొనసాగుతుంది.

ఆధార్ చెల్లింపు బ్రిడ్జి సిస్టం

ఈ చట్టం కింద ఉపాది పొందాలంటే తప్పనిసరిగా ఆధార్ చెల్లింపు బ్రిడ్జి సిస్టమ్‌కు మారాలి.ఎప్పటి నుంచో బ్రిడ్జి సిస్టమ్‌కు మారాలని అధికారులు కోరుతున్నారు.ఇందుకు కోసం చివరి తేదీ ప్రకటిస్తూ, మూడునాలుగసార్లు వాయిదా వేశారు. ఇప్పుడు తప్పనిసరిగా బ్రిడ్జి సిస్టమ్ మారాలని స్పష్టం చేశారు. లేకుంటే ఈ చట్టం కింద ఉపాధి పొందలేరని చెబుతున్నారు.ఉపాధి హామీ చట్టం కింద పని చేసిన వారికి ఆగస్టు 31వ తేదీ వరకే బ్యాంకు ఖాతా, ఆధార్ ఆధారిత పద్ధతుల్లో డబ్బులు జమ చేస్తారు. ఆ తర్వాత ఆధార్-ఎనెబుల్డ్ పేమెంట్ సిస్టమ్ కాకుండా ఏబీపీఎస్ ద్వారా డబ్బులు చెల్లిస్తున్నారు. ఈ కొత్త విధానంలో భాగంగా ఉపాధి హామీ జాబ్‌కార్డ్ హోల్డర్, తన జాబ్‌కార్డ్‌ను బ్యాంక్ ఖాతా, ఆధార్, పాన్ కార్డుతో అనుసంధానం చేయడంతో పాటు దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) మ్యాపర్‌తో తప్పనిసరిగా అనుసంధానించారు. ఆధార్‌తో బ్యాంక్ అకౌంట్ సీడింగ్, ఎన్‌పీసీఐ మ్యాపర్‌లో మ్యాపింగ్ చేయడానికి ఖాతాదారు కేవైసీ వివరాలు, బయోమెట్రిక్, స్థానికత, ఆధార్ డేటా బేస్-బ్యాంక్ ఖాతాల్లోని వివరాల్లో తేడాలు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ తేడా ఉంటే సవరించుకోవాలి. లేకుంటే చెల్లింపులు ఆగిపోతాయి. ఉపాధి కూలీలు బ్యాంక్ ఖాతాలను తరచుగా మార్చడం, దానిని ప్రోగ్రామ్ ఆఫీసర్లు అప్‌డేట్ చేయకపోవడం, తదితర కారణాల నేపథ్యంలో లబ్ధిదారులకు నష్టం జరగకుండా ఏబీపీఎస్ అత్యుత్తమ ప్రత్యామ్నాయమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ చెబుతోంది.

ఉపాధిహామీ చట్టం నీరుగార్చేందుకు కేంద్రం కుట్రలు

వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి-కొండమడుగు నర్సింహ



కేంద్ర ప్రభుత్వం సాంకేతిక అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి ఉపాధిహామీ చట్టం ఆశయాలు, లక్ష్యాలను నీరుగారుస్తుంది. దేశంలోని నిపుణులు, వ్యవసాయ కార్మికులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పనిచేసే ప్రదేశాలలో రెండు మార్లు ఉదయం సాయంత్రం ఫొటోలు దిగడం, డ్రోన్ సిస్టం కెమెరా ద్వారా పనులను పరిశీలించడం లాంటి షరతులు ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదు..చట్టంలోని వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాల్చడానికి పలు షరతులను విధిస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెద్దఎత్తున కుట్రలు పన్నుతుంది. కరోనా సమయంలో ఉన్నత చదువులు చదివిన వారు ఉపాధిహామీ చట్టంలో పనిచేసి తమ కుటుంబాలను పోషించుకున్నారు.ఉపాధిహామీ చట్టం ఎందుకని పార్లమెంట్ సాక్షిగా బీజేపీ గ్రామీణ అభివృద్ధి శాఖ ఈ చట్టాన్ని కొనసాగించడానికి సిద్ధంగా లేదని చెప్పింది.దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు రావడంతో ప్రభుత్వం ఆ మాటను వెనక్కు తీసుకుంది. కానీ నేటి వరకు ప్రతి సంవత్సరం ఉపాధి హామీ చట్టం బడ్జెట్ 35 శాతం మేరకు కోత విధిస్తున్నారు.రోజు రోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంది. ప్రభుత్వం పని దినాలు తగ్గుతున్నాయి. వేతనాల చెల్లింపులలో జాప్యం పెరిగింది. కొత్త కొత్త రూల్స్ జీవోలు తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పని ప్రదేశాలలో మౌలిక వసతులు కార్మికులకు పనిముట్లు నీటి సౌకర్యం కల్పించడం లేదు వేసవి కాలంలో కార్మికులకు అదనపు చెల్లింపులు చేసే విధానానికి ఎగనామం పెట్టింది. తెలంగాణలోని మొత్తం కోటీ ఐదు లక్షల మంది (ఇన్ యాక్టివ్ వర్కర్లతో సహా) ఉపాధి కూలీల్లో 42 లక్షల మంది ఏబీపీఎస్‌కి అనర్హులుగా ఉండిపోయారు. పనిచేస్తున్న 61.03లక్షల(యాక్టివ్ వర్కర్స్) కూలీలు ఉండగా అందులో 48.2శాతం మంది బ్యాంకుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయలేదు.34శాతంమంది కూలీలకు పాన్ కార్డులు లేవు. యాక్టివ్‌వర్కర్స్‌లో 5.33 లక్షల మంది ఏబీపీఎస్‌కి అర్హత సాధించలేకపోతారు.యాక్టివ్ వర్కర్స్ కేటగిరీలో ఏబీపీఎస్ అర్హత విషయంలో మొత్తం కార్మికుల సంఖ్యను పరిగణనలోకి తీసుకున్నప్పుడు గణనీయమైన సంఖ్యలో కార్మికులు దీనికి అర్హత సాధించలేదని అధికారులు చెబుతున్నారు.చట్ట పరిరక్షణ కోసం పాటుపడాలి.రానున్న కాలంలో బీజేపీ దేశంలో అధికారంలోకి రాకుండా చేస్తేనే జాతీయ ఉపాధి చట్టం కొనసాగుతుంది. చట్టం పరిరక్షణకు కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలి.

కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



క్రమబద్ధీకరణ కాని కాంట్రాక్టు లెక్చరర్‌ల సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో టీజీజీజేఎల్ఏ జిల్లా అధ్యక్షులు గునగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విషయాన్ని విద్యాశాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రితో మాట్లాడుతానని పేర్కొన్నారు. వొకేషనల్‌లో 411మంది, జనరల్ విభాగంలో 23 మంది మాత్రమే మిగిలారని అధ్యాపకులు తెలుపగా అందరి సమస్యను సోమవారం చర్చిస్తామని పేర్కొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, బి.భాస్కర్, అరవిందు, సైదులు,వై.రాణి, పున్నమ్మ పాల్గొన్నారు.

12న వికలాంగుల డివిజన్‌స్థాయి సదస్సు

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 12న చౌటుప్పల్ పట్టణకేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్‌స్థాయి సదస్సును జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని, వికలాంగుల గృహాలకు 250 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలన్నారు. గృహలక్ష్మీ పథకంలో ఐదుశాతం వాటాను కేటాయిస్తూ గ్రామాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. అంత్యోదయ రేషన్‌కార్డులు ఇచ్చి 35 కిలోల బియ్యం పంపిణీచేయాలన్నారు. అర్హులై ఉండి సదరంలో రిజెక్ట్ అయిన వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి, సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు.నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా పదివేల రూపాయల పింఛన్ అందజేయాలన్నారు. అర్హులైన ప్రతి వికలాంగునికి సహాయ సహకారాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్‌చేశారు. పెండింగ్‌లో ఉన్న వికలాంగుల పింఛన్ వెంటనే విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లాకమిటీ సభ్యులు సంజీవ శంకర్, కట్ట సావిత్రి, అంకం హరిబాబు, పానుగంటి జగన్, రమ్య శోభ, ఇందిరమ్మ పాల్గొన్నారు.

హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలకు..
వెంపటి ప్రాథమికపాఠశాల నుండి 13 మంది విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-తుంగతుర్తి



విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించడానికి స్పోర్ట్స్‌స్కూల్ ఒక మంచి అవకాశం అని, పిల్లలు ఉన్నతంగా ఎదిగి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సులువుగా సాధించి జీవితంలో ఉన్నతంగా స్థిరపడడానికి మంచి అవకాశం ఉంటుందని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.శనివారం ప్రకటించిన క్రీడా పాఠశాల ఎంపిక ఫలితాలలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల హకీంపేటకు మండలపరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు సీట్లు సాధించినట్టు తెలిపారు.ఈ మేరకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడలపై దృష్టి సారించేలా చేస్తే వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు.జిల్లా నుండి 45 మంది మంది విద్యార్థులను పంపగా 16 మంది స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపిక కావడం జరిగిందన్నారు.అందులో 13 మంది విద్యార్థులు వెంపటి గ్రామానికి చెందిన వారు కావడం గొప్ప విశేషమన్నారు.మారుమూల గ్రామీణ ప్రాంతంలో 300 మంది విద్యార్థులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలతో వెంపటి ప్రాథమిక పాఠశాల వెలుగుతుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం భీమనపల్లి శ్రీనివాస్, పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,కొనతం లక్ష్మీనారాయణ,వ్యాయామ ఉపాధ్యాయులు పుల్లూరి వెంకన్న, రమాదేవి, మంజులలను విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.

మంచినీటి కోసం గ్రామీణులు ఇక్కట్లు పడాల్సిందేనా..!

- మంచినీరివ్వని ప్రజాప్రతినిధులు ఎందుకు
- చుట్టూ నీరున్న ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు ఇబ్బంది తప్పడం లేదు
- జీపీ కార్యాలయం వద్ద నిరసన తెలిపినా ఫలితం శూన్యం

నవతెలంగాణ-రామన్నపేట



ఇంత ఆధునిక వ్యవస్థ ఉన్నప్పటికీ నేటి రోజుల్లో కూడా గ్రామీణ ప్రజలు మంచినీటి కోసం ధర్నాలు, నిరసనలు నిర్వహించల్సి రావడం, ఇబ్బందులు పడడం దారుణమని చెప్పొచ్చు.మిషన్ భగీరథ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామ గ్రామం ప్రతి ఇంటికి పైపులైన్లు వేసిన తాగునీరు ఇంకా అనేక కుటుంబాలకు అందకపోవడం శోచనీయం.తాగునీరు ఇంకా కొనుక్కొని త్రాగడం దురదృష్టకరమనే చెప్పొచ్చు. రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోని ఒకటో వార్డు (ఎస్సీ కాలనీ) ప్రజలు గత కొన్ని మాసాలుగా తాగునీరు, ఇంటి అవసరాలకు ఉపయోగించే మంచినీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని వార్డు ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీరు అందడం లేదు మహాప్రభో మాకు మంచినీరు అందించండి అని మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే కనిపించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. మాకు మంచినీరు, త్రాగునీరు అందించని ఈ ప్రజాప్రతినిధులు ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ త్రాగునీరు అందకపోవడంతో గ్రామీణులు వందలాది రూపాయలు పెట్టి మంచినీరు కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. స్థానికంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సరఫరా చేయాల్సిన మంచినీరు కూడా అందకపోవడం మరింత దారుణంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పక్షం రోజుల క్రితం మాకు మంచినీరు రావడంలేదని గ్రామపంచాయతీకి వద్దకు వెళ్లి ఆ వార్డు మహిళలు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేసిన పాలకవర్గం తీసుకోలేదని వారు తెలిపారు. రెండు మూడు రోజుల్లో బోరు మరమ్మతులు చేసి నీరు సరఫరా చేస్తామని చెప్పి నేటికీ అది మరమ్మత్తు చేయకపోగా నీరు అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని వార్డు ప్రజలు ఆరోపించారు. ఒకటి రెండు సార్లు మాత్రం వాటర్ ట్యాంక్ పంపించారని, బలమున్నవాడే నీరు తీసుకున్నారు తప్ప అందరికీ ఆ నీరు అందలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామం చుట్టూ చెరువు కాలువలు ఉన్నప్పటికీ మంచినీరు అందకపోవడం బాధగా ఉందని గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సత్వర్మి స్పందించి యుద్ధ ప్రాతిపదికన మంచి నీరు సత్వరమే అందించే ప్రయత్నాలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

మాబాధను పట్టించుకునే నాథుడే లేడు

కొలుకులపల్లినర్సమ్మ



మా నీళ్ళ బాధలు ఎవ్వరికి పడతలేవు. చెప్పుకున్నా పట్టించుకోవట్లేరు. తాగునీరు కొనుక్కొని తాగుతున్నాం. కడుక్కునే నీరు రెండు, మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ వస్తే అవి ఎవరికీ అందడం లేదు.మస్తు బాధలు పడుతున్నాం.పట్టుకొని మోసకపోలేక ఇబ్బంది పడుతున్న, నాకైతే జ్వరం వచ్చింది.బోరు ఖరాబై చాన దినాలైంది. బాగు చేస్తానని సర్పంచి చెప్పిండు ఇంకా చేపించలేదు. పండుగ ముందు నీళ్ల లేక అందరం ఇబ్బంది పడ్డాం. మంచినీరు ఇవ్వాలని మొన్న పంచాయతీ ఆఫీసు దగ్గరికి పోతే ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోలేదు.చచ్చిపోతున్న మంచినీరన్న ఇయ్యండి అయ్యా.

ప్రతిభకు పట్టం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఈ ఏడాది ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాల్లో విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల అధ్యాపక కేటగిరీలో ఆచార్య అలువాల రవికి ఎంజీయూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రకటిస్తూ ఉన్నత విద్యశాఖ, తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నల్లగొండ జిల్లా వాస్తవ్యులు అయిన ఆచార్య అల్వాల రవి, నిరుపేద కుటుంబం నుండి వచ్చి అక్షరాన్ని ఆలంబనగా చేసుకొని తను తాను మలుచుకుంటూ ఆచార్యుడిగా ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకం.

ఆచార్య అల్వాల రవి విద్యాభ్యాసం ఇలా..

సర్వేల్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యనభ్యసించి, అటు తిమ్మట ఎన్జీ కళాశాల నల్లగొండలో పట్టబద్రుడై, ఎంబీఏ మరియు పిహెచ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. ఎంజియూలో నియామకం తర్వాత కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ గా, ఆడిట్ సెల్ డైరెక్టర్ గా, ఉపకులపతి యొక్క ప్రత్యేక అధికారిగా ప్రస్తుతం సేవలందిస్తున్నారు.

రచయితగా.. విద్యార్థులకు మార్గదర్శిగా..

ఆచార్య అల్వాల రవి పర్యవేక్షణలో ముగ్గురు పీహెచ్డీ పూర్తి చేశారు. ఆన్‌లైన్ పేమెంట్ విధానంపై రవి ఒక పేటెంట్ హక్కును కలిగి ఉన్నారు. ఆచార్య రవి ఇప్పటివరకు ఆరు పుస్తకాలు రచించి, నాలుగింటికి సంపాద కత్వం, 20 కు పైగా సిద్ధాంత పత్రాలను వివిధ సెమినార్లలో సమర్పించారు. నేషనల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ శాశ్వత సభ్యునిగా, ఐసెట్, ఎడ్సెట్, ఎంసెట్ కో కన్వీనర్‌గా, యూజీసీ అటానమస్ కమిటీ ఎన్జీ కళాశాల సభ్యునిగా కొనసాగుతున్నారు.

సామాజిక సేవలో ఇలా..

సామాజిక స్పృహ కలిగి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తూ.. వ్యక్తిగత పరిచయాలను అనుసంధానం చేస్తూ, వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలకు చొరవ చూపి విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. సంజీవిని ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయడం, కామినేని వైద్య కళాశాల , బెటాలియన్ తో అవగాహన ఒప్పందాలు, వివిధ శాఖలకు బంగారు పతకాలు, పీఠాల ఏర్పాటుకు విశేషంగా కృషి చేశారు. ఆది నుండి విధానపరమైన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయ సర్వతో ముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.

అభినందనల వెల్లువ

ఎంజియూ అధ్యాపకుడు ఆచార్య అల్వాల రవికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తమ సహాధ్యాపకుడిని గుర్తించి అవార్డు ప్రకటించడం పట్ల ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, పాలకమండలి సభ్యులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించనున్న "మహాత్మ జ్యోతీరావు పూలే మహిళా డిగ్రీ కళాశాల"లో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ వినోద గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన విద్యార్థినులు B.SC(MPCS), Bsc(BZC), BA(EPH), BCOM(C.A) కోర్సుల యొక్క ప్రవేశానికి గాను అర్హులు. విద్యార్థినులు తమ దరఖాస్తులను సూర్యాపేటలోని రాకేష్ బి.ఇడి కాలేజీలో నిర్వహిస్తున్న "మహాత్మజ్యోతీరావు పూలే మద్దిరాల పాఠశాల అండ్ కళాశాల నుండు 04-09-2023 వరకు తీసుకోబడును. పూర్తి వివరాలకు 9154102591, 7989823100 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



బోనాల వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీలో ముత్యాలమ్మ బోనాల పండుగ ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలతో నైవేద్యం ప్రసాదించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, స్థానిక నాయకురాలు చెరుకు లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. వీరి వెంట మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు దేవాలయ కమిటీ కార్యవర్గం,



భక్తులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను మండల పరిధిలోని కొండపాకగూడెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకుని ఆ గ్రామ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆ గ్రామంలో బోనాల పండుగతో కొత్త శోభ సంతరించుకుంది. ప్రతి ఇంట మావిడాకుల తోరణాలు, బంతిపూల దండలు, మహిళల అలంకరణ, యాదవుల ఒగ్గు కథలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఎదురుచూపులకు మోక్షం

- ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు విద్యాశాఖ కసరత్తు
- హైకోర్టు తుది తీర్పునకు లోబడి వెలువడిన రీ షెడ్యూల్
- ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియకు విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఎంతోకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తూ ఉపాధ్యాయులకు తీపి కబురు అందింది. హైకోర్టు తీర్పునకు లోబడి తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రభుత్వం గత జనవరిలో ఉపాధ్యాయ బదిలీలకు రీ షెడ్యూలు జారీ చేసి ఫిబ్రవరి మొదటి వారంలో ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించినా.. స్పౌజ్ పాయింట్లు, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులకు ప్రత్యేక ప్యాంట్లు ఇవ్వడం సరికాదని, జీవో అసంపూర్తిగా ఉందని పలువురు ఉపాధ్యాయులు కోర్టు గడప తొక్కారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల జీవోపై హైకోర్టు స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రక్రియ మార్చిలో నిలిచిపోయింది.

8 ఏండ్ల నిరీక్షణకు తెర...

8 ఏళ్లుగా పదోన్నతులు లేకపోవడంతో విద్యా వ్యవస్థలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చాలామంది ఉపాధ్యాయులు అర్హత ఉన్న పదోన్నతులు పొందకుండానే పదవి విరమణ చేయాల్సి వచ్చింది. చాలావరకు ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయ, మండల విద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉండడంతో పాఠశాలల నిర్వహణ గాడి తప్పుతోంది. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. జిల్లాలో 32 ఎం ఈ ఓ పోస్టులకు గాను ఒక్క రెగ్యులర్ ఎం ఈ ఓ కూడా లేరు. వారంతా అందరూ ఇన్చార్జిలే. ప్రధానోపాధ్యాయులు ఎంఈవో లు గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క ప్రధానోపాధ్యాయునికి 5 నుండి 6 మండలాల ఎంఈఓ బాధ్యతలను అప్పగించారు. వారు ప్రధానోపాధ్యాయులుగా, ఎంఈఓగా రెండు పోస్టుల్లో న్యాయం చేయలేకపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే కొత్తగా ఏర్పడిన మండలాలకు అసలు ఎంఈఓ పోస్టుల సాంక్షన్ లేదు. అక్కడ కూడా ఇన్‌చార్జి గెజిటెడ్ హెచ్‌ఎం లే ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేక, రెగ్యులర్ ఎంఈఓలు లేక పోవటంతో ఆ ప్రభావం ఏటా పదవ తరగతి ఫలితాలు పై పడుతోంది.

పదోన్నతుల ప్రక్రియ ఇలా...

ప్రభుత్వ మొదట జీహెచ్‌ఎంల బదిలీలు చేపట్టనుంది. తర్వాత 70 శాతం స్కూల్ అసిస్టెంట్లకు జీహెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పిస్తుంది. 30 శాతం నేరుగా రిక్రూట్ చేస్తుంది. మిగిలిన స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలు చేపడుతుంది. సెకండరీ టీచర్లకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తుంది. మిగిలిన వారికి బదిలీలు చేపడుతుంది. తర్వాత మిగిలిన పోస్టులను టిఆర్టి ద్వారా భర్తీ చేస్తారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 5575 ఉపాధ్యాయ పోస్టులకు గాను 4713 భర్తీ అయ్యాయి. అన్ని పోస్టులు కలిపి 862 ఖాళీలు ఉన్నాయి. పరస్పర బదిలీల్లో 204 మంది ఉపాధ్యాయులు జిల్లాలకు వెళ్లడం, అక్కడినుంచి ఇక్కడికి రావడం జరిగింది.

దంపతుల ఎడబాటుకు స్వస్తి..

ఉపాధ్యాయ దంపతుల ఎడబాటుకు స్వస్తి పలికేలా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో వారిలో ఆనందంతో నికి సలాడుతోంది. ఇన్నాళ్లు వేర్వేరు ప్రాంతాల్లో కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే విద్యా బోధనపై కూడా ప్రభావం పడిందని చెప్పొచ్చు. జీవో నెంబర్ 317 ద్వారా సీనియార్టీ, స్థానికత ఇలా పలు రకాలైన అంశాల నేపథ్యంలో నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సుమారు 100 మంది భార్యాభర్తలు అనివార్యంగా వేరువేరు జిల్లాలకు బదిలీ అయ్యారు. కుటుంబంతో కలిసి ఉండేందుకు పరస్పర బదిలీలను కొందరు అవకాశంగా వాడుకున్నారు. ఈ కారణంగా కొంతమంది ఉపాధ్యాయులు తమ సీనియార్టీని కూడా కోల్పోయారు.

నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయుల వివరాలు..

నల్లగొండ జిల్లాలో మొత్తం 5,575 సాంక్షన్ పోస్టు ఉండగా అందులో ప్రస్తుతం 4,713 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారిలో గేజిటెడ్ హెడ్మాస్టర్లు 132 మంది, స్కూల్ అసిస్టెంట్లు 1,690, ఎస్జీటీలు 2,891 మంది పనిచేస్తున్నారు.

విడుదలైన షెడ్యూలు..

నేటి నుండి 5వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ, సెప్టెంబర్ 8, 9 లో సీనియార్టీ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ. 12, 13న గ్రే 2 హెచ్‌ఎంల బదిలీలకు వెబ్ ఆప్షన్ల నమోదు. 15న గ్రేడ్ 2 హెచ్‌ఎం ల బదిలీ. 17 నుండి 19 వరకు స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంలుగా పదోన్నతి. 20, 21న స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలకు వెబ్ ఆప్షన్లు 23, 24న ఎస్‌ఏలకు బదిలీలు, 26 నుండి 28 వరకు ఎస్జీటీలకు ఎస్‌ఏలుగా పదోన్నతి. 29 నుండి అక్టోబర్ 1 వరకు ఎస్‌జీటీల బదిలీలకు వెబ్ ఆప్షన్లు, అక్టోబర్ 3న ఎస్జీటీల బదిలీ, అక్టోబర్ 5 నుంచి 19 వరకు అప్పీళ్లకు అవకాశం.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రేపు జరగబోయే 2024 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ సభ్యులు డాక్టర్ వేణుధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని కొండమల్లేపల్లి, చింతకుంట్ల గ్రామాలకు చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీని వీడి డాక్టర్ వేణుధరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేణుధ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్ర నాగరాజు నాయక్, ఏకుల అంబేద్కర్, మెయిన్ పాషా, శివ ,అనిల్ ,శేఖర్, ప్రసాద్ ,రామకృష్ణ ,అంజి, శివ, సతీష్, సహదేవ్, శేఖర్, బాలకృష్ణ, రాంబాబు, లింగం పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ

అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. అంగన్వాడి ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశం ఆదివారం స్థానిక పల్లా పార్వతరెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి 70 సంవత్సరాలు అవుతున్న అర్ధ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్నాం కానీ రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయడం లేదన్నారు. సమస్యల పరిష్కార కోసం జాయింట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుమతమ్మ, జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ శాంతకుమారి, ఏఐటియుసి మండల కార్యదర్శి అలమొని మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు శోభ, సుజిత, అనురాధ, నిర్మల, యాదమ్మ, స్వరాజ్యం, రామ, సరిత, రమణ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ కాంగ్రెస్ టికెట్‌పై వీడని సందిగ్ధత

- ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ
- వేముల వీరేశం జాయినింగ్ కోసం వెయిటింగ్
- సహకరించబోమంటున్న లోకల్ లీడర్లు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌పై సందిగ్ధత వీడడం లేదు. నిజానికి నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉంది. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి సీపీఐ(ఎం) ఏకచక్రాధిపత్యం వహిస్తూ వచ్చింది.అయితే 2009 నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా విభజించారు.దీంతో నకిరేకల్ నియోజకవర్గం 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలోకి వెళ్లిపోయింది.2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించినా.. తిరిగి 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసింది. కానీ కాంగ్రెస్ నుంచి గెలిచిన చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్ జెండా కప్పుకోవడంతో ఆ పార్టీకి పెద్దదిక్కు లేకుండాపోయింది. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కనుసన్నల్లోనే నియోజకవర్గ పార్టీ ముందుకు వెళ్తున్నా.. కాంగ్రెస్ ఒక్కరి చేతుల్లో లేకుండా పోయింది.

కాంగ్రెస్‌లో చేరేందుకు వేముల విశ్వప్రయత్నాలు..

అసెంబ్లీ ఎన్నికల సీజన్ ముంచుకొస్తుండడం.. బీఆర్ఎస్ టికెట్ చిరుమర్తి లింగయ్యకే దక్కడంతో ఇన్నాళ్లూ బీఆర్ఎస్ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరేందుకు పావులు కదుపుతుండడం గమనార్హం.కానీ నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ లీడర్లతో పాటు మొదట్లో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సైతం



వేముల వీరేశం రాకను వ్యతిరేకించారు.కానీ కాంగ్రెస్ అధినాయకత్వంతో నేరుగా మంతనాలు జరిపి.. నకిరేకల్ టికెట్‌ను కట్టబెట్టేలా చేయడంలో ఓ నేత కీలకంగా వ్యవహరించారని సమాచారం. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో వేముల వీరేశం చేరిక దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఈనెల 10వ తేదీలోపు అధికారికంగా ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి మూడు నాలుగు నెలలుగా వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది.



ఆశావాహుల్లో ఎడతెగని ఉత్కంఠ..

నకిరేకల్ కాంగ్రెస్ టికెట్ కోసం ఆశావాహుల జాబితా చాంతడంతా పెరిగిందనే చెప్పాలి. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, ఆయన కుమారుడు వేదాసు శ్రీధర్, దైద రవీందర్, కొండేటి మల్లయ్య, నలగాటి ప్రసన్నకుమార్ తదితరులు టికెట్ రేసులో ఉన్నారు. అయితే వీరిలో నాలుగున్నరేండ్లుగా కాంగ్రెస్‌ను కాస్తోకూస్తో దైద రవీందర్, కొండేటి మల్లయ్య ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. వేదాసు శ్రీధర్ గతేడాది కాలంగా నకిరేకల్ నియోజకవర్గంలో తిరగడం ప్రారంభించారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం వీరిలో ఒకరికి టికెట్ కట్టబెడుతుందని అంతా భావించారు. కానీ అనుహ్యంగా వేముల వీరేశం కాంగ్రెస్ టికెట్ రేసులోకి రావడంతో వారి ఆశలు గల్లంతయ్యాయి. ఇదే సమయంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులు ఉన్నవారికే నకిరేకల్ టికెట్ దక్కుతుందనే ప్రచారం ఉన్న నేపథ్యంలో ఆశావాహులు తమకు టికెట్ దక్కకపోతుందా.. అన్న భావనతో ఉన్నారు.

లోకల్ క్యాడర్ సహకరించడంపై అనుమానమే..

నకిరేకల్ కాంగ్రెస్ టికెట్ దాదాపు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశానికి కట్టబెడతారనే ప్రచారం ఊపందుకున్న నేపథ్యంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లు ఫైర్ అవుతున్నారు. ఇన్నాళ్లూ పార్టీకి విధేయుడిగా పనిచేసుకుంటూ వచ్చిన మమ్మల్ని కాదని.. వేములకు టికెట్ ఎలా కట్టబెడతారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాంగ్రెస్ లీడర్లు దైద రవీందర్, కొండేటి మల్లయ్య తదితర నేతలు నియోజకవర్గ కాంగ్రెస్‌ను నెట్టుకుంటూ వచ్చారు. కానీ టికెట్ విషయానికొచ్చేసరికి బయటి నుంచి వ్యక్తికి ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే.. లోకల్ కాంగ్రెస్ క్యాడర్ వేముల వీరేశానికి సహకరించడం అనుమానమనే చెప్పాలి. దీనికితోడు ఇప్పటికే కొంతమంది టికెట్ ఆశిస్తోన్న లీడర్లు బహిరంగంగానే తమ అసంతృప్తిని వెళ్లగక్కుతుండడం గమనార్హం.

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం అద్భుతం

- సినీ హీరో విజయ్‌దేవరకొండ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం మహాద్భుతం అని ఖుషి సినిమా హీరో విజయ్ దేవరకొండ అన్నారు. ఆదివారం ఖుషి మూవీ టీం, విజయ్ దేవరకొండ కుటుంబంతో యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈఓ గీతారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, యాదాద్రి పున్ర నిర్మాణం గురించి వివరించారు. పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు.విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. పదేండ్ల కింద స్వామివారిని దర్శనం చేసుకున్నట్టు గుర్తు చేసుకున్నారు. మూవీ విజయం సాధించినందుకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హీరో విజయ్ దేవరకొండకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. అభిమానులు విజయ్ దేవరకొండ చూసేందుకు మాడవీధుల్లో చిక్కిరిసిపోయారు. ఈ కార్యక్రమంలో బేబీ సినిమా హీరో ఆనంద్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బాబురావు గౌడ్ లకన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-బొమ్మలరామారం


ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి కోరారు.ఆదివారం మండలంలోని రామలింగంపల్లి 15, రంగాపురం 20 నెంబర్ల పోలింగ్ కేంద్రాలలో నిర్వహించబడుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, నూతన ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులకు అవకాశం కల్పించామన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, వయస్సు, అర్హత గల ట్రాన్స్ జెండర్లు, ,వికలాంగులు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థులు ఆన్‌లైన్‌లో, ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని, పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల సందర్భంగా ఎంతమంది పేర్లు నమోదు చేసుకున్నారు, వారిలో 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎంతమంది ఉన్నారు, వారి వద్ద నుండి సేకరించిన ధ్రువీకరణ పత్రాలు తదితర వివరాలను ఆరా తీశారు.ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ రామానుజాచారిలు పాల్గొన్నారు.

ఆత్మీయ పలకరింపులు

- నాకెందుకు తెలవదు
- ఈసారి మంత్రి పదవులు ఖాయం

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికలు వస్తున్నాయి గెలుపు దక్కించుకోవాలన్న ఎమ్మెల్యే అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులను కార్యకర్తలను ప్రజలను ఆత్మీయ పలకరింపులు చేస్తున్నారు.ఎవరన్నా ఫలానా అని పరిచయం చేస్తే అతను నాకెందుకు తెలవదు అంటూ ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు ముసి ముసి చిరు నవ్వులు నవ్వుతున్నారు. కోపాన్ని అదిమి పెట్టుకుంటున్నారు. నవ్వుతూ పలకరింపులు చేసి అవసరమైతే భుజాల మీద చేతులు వేస్తున్నారు.అరచేతులను పట్టుకొని ఆడుగులు వేస్తున్నారు. ఇది యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, ఆలేరు నియోజకవర్గంలో పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు పలువురు ప్రస్తుతం నవ్వుల హరివిల్లులతో ముందుకు సాగుతున్నారు.ఎన్నికల వాతావరణం వచ్చినప్పటి నుండి వారిలో మార్పు స్పష్టంగా కనబడుతుంది.పిలిస్తే చాలు వాలిపోతున్నారు.నియోజకవర్గంలోని నాయకుల కార్యకర్తల ఇండ్లలో శుభకార్యాలకు, శంకుస్థాపనలకు,ప్రారంభోత్సవాలకు, దేవాలయాలకు, జాతర్లకు,పండుగలకు, పబ్బాలకు, పుట్టినరోజు, వివాహ దినోత్సవ వేడుకలకు, సావులకు, కర్మ దినాలకు పిలిచిందే తడువుగా పోటీపడి హాజరవుతున్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీపడుతున్న పంజాల రామాంజనేయులుగౌడ్, తంగళ్ళపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, బీజేపీ అభ్యర్థులు గూడూరు నారాయణరెడ్డి, టీవీ శ్యాంసుందర్రావు పాశం భాస్కర్ ఆలేరు నియోజకవర్గం నుండి ఆలేరు ఎమ్మెల్యే బీఆర్ ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీపడుతున్న బీర్ల ఐలయ్య, అయోధ్యరెడ్డి, రామచందర్‌రెడ్డి, కుడుదుల నగేష్, డీసీసీ అధ్యక్షులు ఆడెపు సంజీవరెడ్డి, బిజెపి అభ్యర్థులుగా పోటీపడుతున్న పడాల శ్రీనివాస్, సుధగాని హరిశంకర్‌గౌడ్ అధికంగా చిన్న, నుండి పెద్ద పెద్ద కార్యాలకు హాజరవుతున్నారు.ప్రమాదంలో లేక సహజ మరణం చెందిన నిరుపేద కుటుంబాలకు రూ.5వేలు నుండి 10వేల చొప్పున ఆర్థికసాయం చేస్తున్నారు.



విలేకర్లకు ఎనలేని గౌరవం

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఎన్నడూ లేనంతగా ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసే ఆశావాహులు గౌరవం అందిస్తున్నారు.ప్రచారం ఎలా చేయాలని విషయంపై కొందరు విలేకర్లను సలహాదారులుగా నియమించుకున్నారు. మరికొందర్ని కలిసి పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు.తమకు దగ్గరగా ఉండే వారికి విందు భోజనాలను ఏర్పాటు చేస్తున్నారు.అధికారపక్ష ఎమ్మెల్యే అభ్యర్థులు విలేకరులకు గృహనిర్మాణ స్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తున్నారు.

బుజ్జగింపులు

గతంలో ఉన్న చిన్న చిన్న వివాదాలతో పొరపొచ్చలు ఉన్న నాయకులను, కార్యకర్తలను దగ్గరకు తీసి మధ్యవర్తులతో బుజ్జగింపులు చేస్తున్నారు.అవసరమైతే నేరుగా పిలిపించుకొని స్వయంగా మాట్లాడుతున్నారు.గ్రూపులు తయారుచేసిన నాయకులు నేడు గ్రూపులు వద్దని హితవులు పలుకుతున్నారు. స్థానికత అనే అంశాన్ని ప్రస్తావన తీసుకు రాకుండా చేస్తున్నారు.ఆలేరు, భువనగిరినియోజకవర్గంలో ద్వితీయ స్థాయి నాయకుల మధ్య కాంగ్రెస్‌లో మాదిరిగానే బీఆర్ఎస్, బీజేపీలో పొరపొచ్చలు పెద్ద ఎత్తున ఉన్నాయి. వీటిని తొలగించు కోవడానికి దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు.దేశాలను ఇగోలను పక్కకు పెట్టి పలకరింపులు చేస్తున్నారు.వారితో రహస్యంగా మంతనాలు జరుపుతూ జరిగిన పొరపాట్లను అభిప్రాయ భేదాలను శాంతియుతంగా తొలగించుకుంటున్నారు.అవసరమైతే నేను ఉన్నానుగా అంటూ భరోసా ఇస్తున్నారు. వీలైనంత ఆర్థిక సహాయం అందిస్తున్నారు. మంత్రి పదవి ఖాయం రెండుసార్లు భారీ మెజార్టీతో గెలిచిన అధికార పార్టీబీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మూడవసారి గెలిస్తే మంత్రి పదవి ఖాయమని చెప్పుకుంటున్నారు. ప్రజలకు మరింత సేవలు చేసే అవకాశం కలుగుతుందని తప్పక ఓటు వేయాలని కోరుతున్నారు.బీఆర్ఎస్‌కు ఓటు వేయడం వల్ల ప్రయోజనం కలుగుతుందని తమ ప్రచారంలో వివరిస్తున్నారు.

కేసీఆర్ నాయకత్వంలో అందరూ సంతోషంగా ఉన్నారు

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- మైనార్టీ చైర్మెన్ ఇంతియాజ్ ఇషాక్‌కు సన్మానం
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. 1300 కోట్ల రూపాయలతో నల్లగొండ నందనవనంగా మారిందని, బీఆర్ఎస్ విజయానికి మరోసారి కృషి చేయాలనిపిలుపునిచ్చారు. ఆదివారం మైనార్టీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఇంతియాజ్ ఇషాక్ మొదటిసారిగా నల్లగొండకు వచ్చిన సందర్భంగా నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నల్లగొండ మాన్యం చెలక కు చెందిన వివిధ వార్డుల నుండి మహమ్మద్ షాహిద్ భాయ్, ఎస్‌కే. చాంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు 500 మందికి పైగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి కంచర్ల, ఇంతియాజ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల వారికి గులాబీ కండవాలు కప్పి సాధరపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నల్గొండ ప్రజలను మభ్యపెట్టి మాటలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే నల్లగొండను దత్తత తీసుకుంటానని, గత ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి నేడు నల్లగొండ ను నందనవనంగా 1300 కోట్ల రూపాయల ఖర్చుతో తీర్చిదిద్దుతున్నామని దానికి అందరి సహకారం మరోసారి కావాలని పేర్కొన్నారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఇంతియాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీఅని సెక్యులర్ భావాలు కలిగిన కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా కలిసి ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, సీనియర్ నాయకులు అహ్మద్ కలీం, కనగల్ ఎంపీపీ కరీం పాషా, కౌన్సిలర్లు ఖయ్యూమ్ బేగ్, వట్టిపల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు సోహెల్ మైనార్టీ విభాగమ అధ్యక్షులు అన్వర్, జాఫర్ బాయ్, ఏకే ఖాన్, హసన్, సలీం, ఉమర్ భాయ్, పాల్గొన్నారు.



పేద ప్రజల సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-దేవరకొండ

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 30మందికి రూ.8.60 లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కేతవత్ బాలు, జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, వైస్ చైర్మెన్ రహత్ అలీ, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, ముడవత్ జయప్రకాష్ నారాయణ, రేపని ఇద్దయ్య, తౌఫిక్ ఖాద్రీ, సతిరెడ్డి, బాబా, సూరి తదితరులు పాల్గొన్నారు.

డైరీ సైన్స్ గెస్ట్ లెక్చరర్ కావలెను

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డైరీసైన్స్ అధ్యాపకుడి పోస్ట్ ఖాళీ అతిథి అధ్యాపకుడితో భర్తీ చేయనున్నట్టు, ఇందుకోసం ఆసక్తి, అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట ప్రధానాచార్యులు వి.శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డైరీ సైన్స్/డైరీ టెక్నాలజీ/జువాలజి సబ్జెక్టులో 55 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు ఈ నెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ పోస్టులకు 50శాతం మార్కులు గల ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు కూడా అర్హులన్నారు.కళాశాల విద్యా కమిషనర్ ఆదేశానుసారం గెస్ట్ అధ్యాపకుడి ఎంపికలో అభ్యర్థుల అదనపు అర్హతలకు, బోధనానుభవానికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తులను అభ్యర్థులు స్వయంగా రామన్నపేట కళాశాల కార్యాలయంలో ఈ నెల 6 లోగా అందజేయాలని, గడువులోపల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 8న ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.

బీసీలను అణిచివేసేందుకు సీఎం కుట్ర

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సీఎం కేసీఆర్ రానున్న ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సీట్లను చూస్తే బీసీలను రాజకీయంగా అణిచివేసేందుకు కుట్ర చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఈనెల 10వ తేదీన హైదరాబాదులోని సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించే బీసీల సింహగర్జన సన్నాహక సమావేశానికి సంబంధించి ఆదివారం నల్గొండలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 80 లక్షల ఓటు బ్యాంకు ఉన్న బీసీ మహిళలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం మహిళలపై సీఎం కేసీఆర్‌కు ఉన్న గౌరవం తెలుస్తుందన్నారు. ఈనెల 10వ తేదీన హైదరాబాదులో జరిగే బీసీల సింహగర్జన సభకు బీసీలు అత్యధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు చక్రహరి రామరాజు, వైద్యుల సత్యనారాయణ, కట్టెకోలు దీపేందర్, శంకర్, ముదిరాజ్, ఆరూరి వెంకటేశ్వర్లు, తన్నీరు రాంప్రభు, వెలిజాల వెంకటేశ్వర్లు, జాజుల లింగం తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కోదాడరూరల్

విశ్రాంత ఉద్యోగుల సంఘం యూనిట్ వారి ఆధ్వర్యంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హన్మకొండ వారిచే మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీస్‌శాఖ వారికి, జర్నలిస్టులకు,హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్నవారికి వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత ఆపరేషన్లు చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ, ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న వారికి ఉచితంగా చెకప్‌లు చేసి అవసరమైన ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచిత రవాణా, వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి నెలలో మొదటి మంగళవారంతో పాటు మూడవ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పగిడిపల్లి మాలబస్తీ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

బమున్సిపల్ పరిధిలోని పగిడిపల్లి మాలబస్తీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ఆ సంఘం నాయకులు పడకం శ్రీనివాస్ ఆదివారం భువనగిరిలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్‌లో నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరారు. బైపాస్ వద్ద సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యక్షులు పడిగంఉదయ్‌కుమార్, ప్రధానకార్యదర్శి నోముల ఆంజనేయులు,పడిగం ఆంజనేయులు,కోశాధికారి: నోముల భిక్షపతి,సంయుక్త కార్యదర్శి పండిగం సంతోష్, కార్యనిర్వాహక సభ్యులు. పండిగం అవినాష్,పాడిశెట్టి కిషన్, నోముల మల్లేష్,అరిగె భూపాల్, నోములతరుణ్,పడిగం యాదగిరి, పొడిశెట్టి కృష్ణ,పాడిసెట్టి పొడిసెట్టి నరసింహ, ఫోర్ మెన్, నర్సింహ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న మాదిగ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 19న చలో ఢిల్లీ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగుల సీనియర్ నాయకులు రోడ్డ యాదయ్య, బొజ్జ నాగయ్య, నాగార్జున, చింతకుంట్ల అంబేద్కర్, వంటపాక సుధాకర్, గంట ఎల్లయ్య, రవి బాబు, సిహెచ్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ పట్టణం హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల 97, 98,99, 100, 101 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా పటిష్ఠ ఓటర్ జాబితా రూపొందించాలన్నారు. ఓటర్ నమోదు, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే విషయాన్ని అడిగి తెలుసుకొని రిజిస్టర్‌లను పరిశీలించారు. డబుల్ ఓటర్లను ఎట్టి పరిస్థితిలోనూ ఓటర్ జాబితాలో లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా చనిపోయిన ఓటర్లకు సంబంధించిన వివరాలు మరణం పత్రము లేదా కుటుంబ సభ్యుల చేత నిర్దిష్ట ఫారంలో వివరాలు సేకరించి తొలగించాలన్నారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18 ఏండ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బీఎల్‌ఓలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, తహసీల్దార్ సరోజ పావని తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ ఒకటో తేదీ నాటికి...

ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అక్టోబర్ ఒకటో తేదీ నాటికి 18 ఏండ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై ఉండాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ భాస్కరరావు కోరారు. ఆదివారం బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి 124, 125, చిన్న రావులపల్లి 128, బట్టుగూడెం 129, 130, జనంపల్లి 133 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను పరిశీలించారు.బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపుల వివరాలను పరిశీలిస్తూ బూత్ లెవెల్ ఆఫీసర్లు పోలింగ్ కేంద్రం పరిధిలో అక్టోబరు 1నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన ఓటర్లు ఉన్నట్లయితే కుటుంబ సభ్యుల ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం, ఫారం-7 ద్వారా నమోదు చేసి ధ్రువీకరించి పంపించాలన్నారు.ఒకే ఇంటి నెంబర్‌పై ఎక్కువమంది ఓటర్లు ఉన్నట్టయితే స్వయంగా వెళ్లి పరిశీలించాలని, ఫొటో కరెక్షన్, డబుల్ ఎంట్రీ, ఇతర పొరపాట్లు లేకుండా సరి చేయాలన్నారు. పోలింగ్‌బూత్ పరిధిలోని అర్హులైన ప్రతి ఓటరు వివరాలు పక్కాగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

